

మహానాడు వేదికగా 12 గంటలకు భారీ ప్రకటన చేయబోతున్నా

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య  సంచలన దినపత్రిక



ఆస్పత్రిలో చేరిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. అనారోగ్య సమస్య ఏంటి..?

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 91 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08, గురువారం 28-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/-

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## నీది టెన్త్ పేపర్ కొట్టేసిన హిస్టరీ నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ

మూడు అక్షరాల బ్రాండ్ సీబీఎన్ అన్న లోకేశ్



- భవిష్యత్తును ముందుగానే చూసే లీడర్ చంద్రబాబు అని కితాబు
- గొడ్డలి పార్టీ అంటే సైకోకి కోపం వచ్చిందట అని ఎద్దేవా
- ఇకపై ప్రతి ఎన్నికలో మనమే గెలవాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ మన బలమని వ్యాఖ్య

తెలుగుదేశం పార్టీ పండుగలా జరుపుకునే మహానాడు వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. - మిగతా 2 లో

## చంద్రబాబును ఎదుర్కోవాలి

ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరాలి



- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు
- ఏకగ్రీవ ఎన్నిక జరిగితే నియోజకవర్గ ఇంఛార్జి వైఫల్యంగా పరిగణిస్తానని హెచ్చరిక
- ప్రభుత్వ వైఫల్యాలపై 'వెన్నుపోటు రెండేళ్లు' బుక్‌లెట్‌ను ఇంటింటా పంచాలని ఆదేశం
- ఎస్సీలు బలంగా ఉన్నచోట వారినే అభ్యర్థులుగా నిలపాలని సూచన
- ప్రతిచోటా పోటీ చేసి వైసీపీ జెండా ఎగరేయాలని నేతలకు దిశానిర్దేశం

ఏపీలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత జగన్ పూర్తిస్థాయిలో - మిగతా 2 లో

# ఆడబిడ్డల వల్లే విజయం

## ఇది మహిళా మహానాడు: చంద్రబాబు

- ఇటీవలి విజయాన్ని దృష్టిలో ఉంచుకుని మహానాడును మహిళలకు అంకితం చేస్తున్నామన్న చంద్రబాబు
- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నామని వెల్లడి
- ఏఐ, ఏరోస్పేస్ వంటి రంగాలతో ఏపీని గ్లోబల్ టెక్ హబ్‌గా మారుస్తామని హామీ
- మెగా డీఎస్సీ, పోలీస్ నియామకాలతో యువతకు ఉద్యోగ భరోసా కల్పించామన్న సీఎం
- వచ్చే ఎన్నికల కోసం కాదు, భావితరాల కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టీకరణ

ఇటీవలి ఎన్నికల విజయంలో మహిళలు కీలక పాత్ర పోషించారని, అందుకే ఈ మహానాడును వారికి అంకితం చేస్తూ 'మహిళా మహానాడు'గా ప్రకటిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వర్చువల్ విధానంలో జరిగిన మహానాడు సభలో ఆయన మాట్లాడుతూ, మహిళలు, యువత భవిష్యత్తే తమ



2లో

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు



- నిత్యం తగినంత నీరు తాగాలన్న ప్రధాని నరేంద్రమోదీ
- వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచన
- వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దని సూచన

దేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రధానమంత్రి - మిగతా 2 లో

# ప్రధాని మోదీతో 20 నిమిషాలు సీఎం విజయ్ భేటీ

- నెదర్లాండ్స్ నుంచి రాగి ఫలకాలను తీసుకువచ్చినందుకు మోదీకి విజయ్ థ్యాంక్స్
- కర్ణాటకకు మేకెదాటు ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వకూడదని విజ్ఞప్తి
- ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలన్న సీఎం



2లో

దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కలిశారు. తన మొదటి అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానితో 20 నిమిషాల పాటు సమావేశమైన ముఖ్యమంత్రి, తమిళనాడుకు సంబంధించిన వివిధ అంశాలపై విజ్ఞప్తి చేశారు. నెదర్లాండ్స్ నుంచి ఇటీవల పురాతన రాగి ఫలకాలను తిరిగి తీసుకువచ్చినందుకు ప్రధాని మోదీకి విజయ్ ధన్యవాదాలు తెలిపారు. మేకెదాటు ప్రాజెక్టుకు కర్ణాటకకు అనుమతి ఇవ్వవద్దని ప్రధానిని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల తమిళనాడులోని దిగువ ప్రాంతాల్లో నీటిలభ్యతపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, రాష్ట్రంలో ప్రభుత్వ కార్యక్రమాల

## ఎబోలా ముప్పు భారత్‌లో లేదు కానీ నిఘా తీవ్రం!



- బెంగళూరు అనుమానిత వ్యక్తికి నెగెటివ్
- విమానాశ్రయాల వద్ద ముమ్మరంగా స్క్రీనింగ్
- ఆఫ్రికాలో వేగంగా పెరుగుతున్న బుండిబుగ్యో కేసులు
- కాంగోలో వందలాది అనుమానిత మరణాలు
- నిఘా పెంచినట్లు తెలిపిన కేంద్ర ఆరోగ్యశాఖ

ఆఫ్రికా దేశాల్లో వేగంగా విస్తరిస్తున్న ఎబోలా వైరస్ మహమ్మారిపై కేంద్ర ప్రభుత్వం - మిగతా 2 లో

## ట్రంప్ డిమాండ్‌తో పాకిస్తాన్ ఇరకాటంలో పడిందా?



అమెరికా అధ్యక్షుడిగా డోనల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టాక, ప్రపంచ దౌత్య రంగంలో పాకిస్తాన్ ఒక కీలక దేశంగా అవతరించింది. నిరుడు మేలో పాకిస్తాన్‌పై భారత్ జరిపిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత, పాక్ అమెరికాకు మరింత చేరువైంది. అదే సమయంలో భారత్-అమెరికా మధ్య సంబంధాలలో ఉద్రిక్తతలు పెరిగాయి. అయితే, ట్రంప్ చెప్పిందానికల్లా- మిగతా 2 లో

## తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు
# బ్రేక్ ఫాస్ట్ మెనూ ఇదే

- మెనూలో బోండా, దోశ, పూరీ, మిల్లెట్ ఇడ్లీ, ఉప్మా
- జూన్ 12న బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనున్న సీఎం
- ఫలహారాలలోకి చట్నీ, సాంబార్, మిక్స్ వెజిటేబుల్ కుర్మా



2లో

తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు సంబంధించిన బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ ఈ ఏడాది నుంచి అమలు చేయనున్నారు. ఈ బ్రేక్ ఫాస్ట్ విధానానికి సంబంధించిన మెనూ విడుదలైంది.

## మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌కి సీఎం రేవంత్ లేఖ

- తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై..!
- ప్రజలకు అలర్ట్.. తెలంగాణ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో అదనపు పనివేళలు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు లేఖ రాసి తుమ్మిడిహట్టి బ్యారేజీ ప్రాజెక్ట్‌పై అంతర్ రాష్ట్ర చర్చలు జరపాలని కోరారు. ఈ లేఖలో ప్రాజెక్టు ఎత్తును 150 మీటర్లుగా నిర్ణయించాలని, ఇది మహారాష్ట్రలో ముంపు ప్రభావాన్ని కనీస స్థాయిలో ఉంచుతుందని స్పష్టం చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్టు ప్రకారం, గతంలో మహారాష్ట్ర 148 మీటర్ల ఎత్తుకు అంగీకారం తెలిపిన విషయాన్ని గుర్తు చేస్తూ, 150 మీటర్ల ఎత్తు - మిగతా 2 లో

మాపై దాడులు చేస్తే
# చూస్తూ ఊరుకోం

ఐరాసలో పాక్‌పై భారత్ ఫైర్

- ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో పాకిస్థాన్‌పై భారత్ ధ్వజం
- సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే తీవ్ర పర్యవసానాలు ఉంటాయని హెచ్చరిక



తమపై జరిగే దాడుల నుంచి తమను తాము రక్షించుకునే హక్కు ఉందని స్పష్టీకరణ కశ్మీర్, సింధు జలాల అంశాన్ని పాక్ ప్రస్తావించడంతో గట్టిగా బదులిచ్చిన భారత్ పాకిస్థాన్ ఉగ్రవాదానికి - మిగతా 2 లో

## మార్కెట్ రేసులో దూసుకుపోతున్న అదానీ పవర్!

- దేశంలో 11వ అత్యంత విలువైన సంస్థగా అవతరణ
- అదానీ పవర్ మార్కెట్ క్యాప్ రూ. 4.85 లక్షల కోట్లు
- ఎండల తీవ్రతతో విద్యుత్ షేర్లకు పెరిగిన డిమాండ్
- ఏఐ ముప్పుతో కుప్పకూలుతున్న ఐటీ రంగ షేర్లు
- ఈ ఏడాది 29 శాతం నష్టపోయిన ఇన్ఫోసిస్



భారత స్టాక్ మార్కెట్లో అదానీ గ్రూప్‌నకు చెందిన 'అదానీ పవర్' సరికొత్త మైలురాయిని అందుకుంది. దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌ను వెనక్కి నెట్టి అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ముందుకు దూసుకెళ్లింది. ఈ ఏడాది ఇప్పటివరకు షేర్ ధర ఏకంగా 68 శాతం మేర పెరగడంతో మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా అదానీ పవర్ ఈ అరుదైన ఘనతను సొంతం - మిగతా 2 లో

## ఆశారాంకు జీవిత ఖైదు వెంటనే లొంగిపోవాలని ఆదేశం

- మైనర్ విద్యార్థినిపై అత్యాచారం కేసులో ఆశారాంకు జీవిత ఖైదు విధించిన రాజస్థాన్ హైకోర్టు
- ఆశారాం అప్పీల్‌ను కొట్టివేస్తూ జోధ్‌పూర్ ధర్మాసనం తీర్పు
- ఇదే కేసులో సహ నిందితులైన శిల్పి, శరత్‌చంద్‌లకు విముక్తి
- ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్న ఆశారాం వెంటనే లొంగిపోవాలని ఆదేశం
- మరో అత్యాచారం కేసులోనూ ఆశారాం ఇప్పటికే జీవిత ఖైదు అనుభవిస్తున్న వైనం



స్వయం ప్రకటిత ఆధ్యాత్మిక గురువు ఆశారాం బాపూకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. మైనర్ విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో కింది కోర్టు విధించిన జీవిత ఖైదును రాజస్థాన్ హైకోర్టు సమర్థించింది. ఆయన దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. ప్రస్తుతం మధ్యంతర వైద్య బెయిల్‌పై - మిగతా 2 లో

# చంద్రబాబును ఎదుర్కోవాలి

మొదటిపేజీ తరువాయి - దృష్టి సారించారు. ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేసే క్రమంలో నియోజకవర్గ ఇంఛార్జిలకు ఆయన తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఏ నియోజకవర్గంలోనైనా, ఏ ఒక్క స్థానంలోనైనా ఎన్నిక ఏకగ్రీవమైతే, దానిని పూర్తిగా ఆ ఇంఛార్జి వైఫల్యంగానే పరిగణిస్తానని తేల్చిచెప్పారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, సమన్వయకర్తలు, ఇంఛార్జిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ కుట్రలను ఎదుర్కొని ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. "ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగిందంటే మాత్రం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటా. ఇది మళ్లీ మళ్లీ చెబుతున్నా. అలా జరిగితే అది నియోజకవర్గ ఇంఛార్జి ఫెయిల్యూర్‌గానే భావిస్తా" అని జగన్ స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక, వారికి ఇవ్వాల్సిన భరోసాపై కూడా జగన్ దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఎస్సీలు బలంగా ఉన్న గ్రామాల్లో వారి నుంచే అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ, ఇంఛార్జి అండగా ఉన్నారనే ధైర్యాన్ని కల్పించాలని, అలా చేస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో వారు మనకు అండగా నిలుస్తారని వివరించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తించి, ఎన్నికల బరిలోకి దింపాలని ఆదేశించారు. చంద్రబాబు ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ నేతలకు సూచించారు. ఇందుకోసం 'వెన్నుపోటు రెండేళ్లు' పేరుతో రూపొందించిన బుక్‌లెట్‌ను ప్రతి ఇంటికీ చేరవేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లోపాలపై ఇంటింటా చర్చ జరిగేలా చేయడం ద్వారా ప్రజలే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని నేతలకు స్పష్టం చేశారు.

# ఆడబిడ్డల వల్లే విజయం

మొదటిపేజీ తరువాయి - స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం 'స్త్రీ శక్తి' ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 'దీపం 2.0' కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చంద్రబాబు వివరించారు. రానున్న రోజుల్లో 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జెన్ జీ, జెన్ ఆల్ఫా తరం ఆలోచనలకు అనుగుణంగా విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఏఐ, ఏరోస్పేస్, సెమీ కండక్టర్స్ వంటి ఆధునిక రంగాలకు ఆంధ్రప్రదేశ్‌ను చిరునామాగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్థానంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నామని, దీని ద్వారానే 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని అన్నారు. ఫైటర్ జెట్, బుల్లెట్ మోటార్‌సైకిల్ వంటి ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇచ్చామని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులను, 5,757 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేసిందని చంద్రబాబు వెల్లడించారు. తమ పార్టీ వచ్చే ఎన్నికల కోసం కాకుండా, వచ్చే తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. ఆకాశమే హద్దుగా అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు.

# ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు

మొదటిపేజీ తరువాయి - నరేంద్ర మోదీ ప్రజలకు కీలక సూచనలు చేశారు. తీవ్రమైన వేడి పరిస్థితుల్లో పలు జాగ్రత్తలు సూచించారు. నిత్యం తగినంత నీరు తాగాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదిక ద్వారా ఆయన ప్రజలకు జాగ్రత్తలు చెప్పారు. వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచించారు. అతి తీవ్రమైన వేడి నుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవాలని అన్నారు. వృద్ధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇతరులకు సహాయం చేయాలని, ఇళు ,, దుకాణాల వద్ద ఆరుబయట పక్షులు, జంతువుల కోసం నీటిని ఉంచాలని కోరారు. ఎండ కారణంగా ఎవరికైనా ఏమైనా అయితే ఏం జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు. తల తిరగడం, వికారం, అలసట వంటి వడదెబ్బ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. చుట్టూ ఉన్నవారిలో ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ కోల్పోయినట్లు అనిపించినా, నీరసించినా వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇలాంటి సమయాల్లో అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడుతామని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం పిల్లలు, వృద్ధులు, రైతులు, కార్మికులపై ఎక్కువగా ఉంటోందని అన్నారు. రాబోయే రోజుల్లో ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. విదర్భ, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, బీహార్, ఒడిశా, తెలంగాణ, కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తున్నాయి. మే 29 నుంచి ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# ఎబోలా ముప్పు: భారత్‌లో లేదు.. కానీ నిఘా తీవ్రం!

మొదటిపేజీ తరువాయి - అప్రమత్తమైంది. దేశంలో అధికారికంగా ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని స్పష్టం చేసింది. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో నిఘాను తీవ్రం చేసింది. విమానాశ్రయాలు, సరిహద్దుల్లో తనిఖీలను పటిష్ఠం చేసింది. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని కేంద్ర ఆరోగ్య శాఖ భరోసా ఇచ్చింది.

**బెంగళూరులో అనుమానిత కేసు నెగెటివ్**

ఇటీవల ఉగాండా నుంచి కర్ణాటకకు వచ్చిన ఓ వ్యక్తికి ఒళ్లు నొప్పులు రావడంతో అధికారులు ముందస్తు జాగ్రత్తగా బెంగళూరులో ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వ్యక్తి నుంచి సేకరించిన నమూనాలను పూణెలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు. ఆ పరీక్షల్లో అతనికి ఎబోలా నెగెటివ్ అని తేలడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆఫ్రికా నుంచి వచ్చారనే కారణంతోనే ఈ ముందస్తు పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు స్పష్టం చేశారు.

**విమానాశ్రయాల్లో గట్టి నిఘా**

ప్రస్తుత గ్లోబల్ హెల్త్ ప్యాటర్న్‌ను గమనిస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం అన్ని రకాల పబ్లిక్ హెల్త్ ప్రొటోకాల్స్‌ను అమలు చేస్తోంది. దేశంలోకి వైరస్ ప్రవేశించకుండా ఎంట్రీ పాయింట్లు, అంతర్జాతీయ విమానాశ్రయాల వద్ద నిరంతర స్క్రీనింగ్ ప్రక్రియను కొనసాగిస్తోంది. వైరస్ ముందస్తు గుర్తింపు కోసం దేశవ్యాప్త రెస్పాన్స్ మెకానిజంను మరింత బలోపేతం చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

**ఆఫ్రికాలో విస్తరణ**

మరోవైపు ఆఫ్రికా ఖండంలో బుండిబుగ్యో ఎబోలా వేరియంట్ తీవ్రత భయాందోళనలు కలిగిస్తోంది. కాంగోలో ఇప్పటివరకు 101 అధికారిక కేసులు, 10 మరణాలు నమోదైనట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అధినేత టెడ్రోస్ అధానోమ్ తెలిపారు. అయితే క్షేత్రస్థాయిలో మరో 900కి పైగా అనుమానిత కేసులు, 220 మరణాలు పరిశీలనలో ఉన్నాయని, వైరస్ ఉధృతి అంచనాలకు మించి ఉందని హెచ్చరించారు. పొరుగు దేశమైన ఉగాండాలోనూ ఇద్దరు వైద్య సిబ్బందితో కలిసి మొత్తం ఏడు కేసులు నమోదయ్యాయి.

# ట్రంప్ డిమాండ్‌తో పాకిస్తాన్ ఇరకాటంలో పడిందా?



మొదటిపేజీ తరువాయి - తలాడిస్తూ సాన్నిహిత్యం పెంచుకుంటే, అందులో ఎన్నో ప్రమాదాలు కూడా పొంచి ఉంటాయంటుంటారు. ఇరాన్‌తో అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధాన్ని ముగించడానికి పాకిస్తాన్ మధ్యవర్తి పాత్ర పోషిస్తోంది. అంతేకాదు, ట్రంప్ పలుమార్లు పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ జనరల్ ఆసిమ్ మునీర్‌ను ప్రశంసించారు కూడా. కానీ, సోమవారం ట్రంప్ చేసిన ఒక డిమాండ్.. పాకిస్తాన్‌కు ఒక రెడ్ లైన్ కావచ్చు. " సంక్లిష్టమైన ఇరాన్ సమస్యను పరిష్కరించేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలను దృష్టిలో పెట్టుకుని సౌదీ అరేబియా, ఖతార్, పాకిస్తాన్ సహా అరబ్ దేశాలన్నీ కలిసి అబ్రహాం ఒప్పందాలపై సంతకం చేయడం తప్పనిసరి కావాలి" అన్నారు ట్రంప్. "ఒకటి లేదా రెండు దేశాలు ఇలా చేయకపోవడానికి ఏదైనా కారణం ఉండవచ్చు. ఆ కారణాలను అంగీకరించవచ్చు, కానీ మెజారిటీ దేశాలు దీనికి సిద్ధంగా ఉండాలి. అప్పుడే ఇరాన్‌తో జరిగే ఈ ఒప్పందం సాధారణ ఒప్పందంగా కాకుండా ఎంతో చారిత్రాత్మకమైనదిగా మారుతుంది" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' పోస్ట్‌లో రాశారు.

# నీది టెన్త్ పేపర్ కొట్టేసిన హిస్టరీ నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ

మొదటిపేజీ తరువాయి - మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో హైబ్రిడ్ మోడల్ లో వేడుకలు కొనసాగుతున్నాయి. వేడుకల సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబుపై ప్రశంసల జల్లు కురిపించారు. విజనరీ లీడర్ సీబీఎన్ అని కొనియాడారు. "ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మూడు అక్షరాలు చెబితే గౌరవం దక్కుతుంది. ఆ మూడు అక్షరాల బ్రాండ్ సీబీఎన్. ఈ సౌండ్ తాడేపల్లి ప్యాలస్‌కు వినపడాలి.. టీమ్ 11 టీవీలో మహానాడు చూస్తుంది. ఒక్కరితో అయితే పోటీ పడగలం. కానీ ఆయనలో 25 ఏళ్ళ కుర్రాళ్లు ముగ్గురు ఉన్నారు. ఆయన జెట్ స్పీడ్‌లో వెళుతుంటారు. ఆయన స్పీడ్ అందుకోవడానికి మనం కష్టపడుతున్నాం. అప్పుడు కియా... ఇప్పుడు ఫైటర్ జెట్స్. అప్పుడు ఐటీ.. ఇప్పుడు ఏఐ. అప్పుడు హైటెక్ సిటీ.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ. అప్పుడు సైబరాబాద్... ఇప్పుడు అమరావతి. భవిష్యత్తును ముందుగానే చూసే విజనరీ మన లీడర్ సీబీఎన్. స్త్రీశక్తిని మహా శక్తిగా మార్చింది, మహిళలకు విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది, డ్వాక్రా ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది, తన తల్లి పడిన కష్టం మరే తల్లి పడకూడదని దీపం పథకం ప్రవేశపెట్టింది, మహిళలను బస్ కండక్టర్స్ చేసింది మన సీబీఎన్. దేశంలోనే మొదటి మహిళా స్పీకర్‌గా ప్రతిభా భారతిని నియమించింది మన సీబీఎన్. ఎవరైనా మహిళల జోలికి వస్తే అదే వారికి లాస్ట్ డేట్ అని చెప్పిన దమ్మున్న నాయకుడు మన సీబీఎన్" అని లోకేశ్ ఉద్ఘాటించారు. తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత అని లోకేశ్ అన్నారు.. 2019 నుంచి 2024 వరకు పసుపు సైన్యం చేసిన పోరాటం ఒక చరిత్ర. మనం కొట్టిన దెబ్బకి వై నాట్ 175 కాస్తా టీమ్ 11 అయిందని ఎద్దేవా చేశారు. ఒకే రాష్ట్రం -- ఒకే రాజధాని -- అభివృద్ధి వికేంద్రీకరణ మన విధానమని చెప్పారు. దేశవ్యాప్తంగా వచ్చే పెట్టుబడుల్లో ఈరోజు 25 శాతం ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నాయని తెలిపారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, ఫైటర్ జెట్ ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయని చెప్పారు. "గొడ్డలి పార్టీ అంటే సైకోకి కోపం వచ్చింది అంట. మాది గూగుల్ -- మీది గొడ్డలి. మాది ఫైటర్ జెట్స్ -- మీది ఫ్యాక్షన్. మాది కియా -- మీది కిడ్నాప్. బాబాయిని చంపింది గొడ్డలితో కాదా? తల్లిని ఇంటి నుండి బయటకు గెంటింది నిజం కాదా? చెల్లికి అన్యాయం చేసి ఆస్తులు కొట్టేసింది నిజం కాదా? అందుకే గొడ్డలి పార్టీ అంటున్నాం" అని చెప్పారు. "నిజం గడప దాటే లోగాని అబద్ధం ప్రపంచం చుట్టి వస్తుంది. బాబాయిని చంపి కత్తి బాబుగారి చేతిలో పెట్టారు. వైసీపీ ఫేక్ ప్రొపగాండాను గట్టిగా తిప్పికొట్టాలి. ఇప్పుడు రోజుకో కుట్రతో వస్తున్నారు. సైకో... నీది టెన్త్ క్లాస్ పేపర్ కొట్టేసిన హిస్టరీ ... నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ. టీచర్లను లిక్కర్ షాప్ ముందు నిలబెట్టిన హిస్టరీ నీది... టీచర్లను ట్రైనింగ్ కోసం సింగపూర్ పంపిన హిస్టరీ నాది. 5 సంవత్సరాల్లో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని హిస్టరీ నీది ... 16,347 టీచర్ పోస్టులు ఒక్కసారిగా భర్తీ చేసిన హిస్టరీ నాది. జాబ్ క్యాలెండర్ అని సాక్షి క్యాలెండర్ చేతిలో పెట్టిన హిస్టరీ నీది ... 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన హిస్టరీ నాది" అని జగన్ ను ఉద్దేశించి లోకేశ్ ఎద్దేవా చేశారు. ఇక నుంచి మనం గేర్ మార్చాలని, మిషన్ మోడ్‌లో పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి ఎన్నికలోనూ మనమే గెలవాలి, అదే మన గోల్ అని చెప్పారు. "ప్రజల్లోకి వెళదాం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి. అహంకారం వద్దు. అహంకారం చూపిన వారికి 151 కాస్తా 11 అవడం చూశాం. ప్రజలకు సేవ చేయడం మన ధ్యేయం. మనం అనుకున్నది సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు ముఖ్యం. ఒకే ప్రభుత్వం ఉండటం వల్లే గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ మన బలం. మనకు నమో ఉన్నారు. నమో అంటే నాయుడు-మోదీ. వీరిద్దరితో కలిసి పవనన్న కాంబోతో పోలవరం, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కు, అమరావతి, కర్నూల్ హైకోర్టు బెంచ్ సాధించాం" అని లోకేష్ పేర్కొన్నారు.

# మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌కి సీఎం రేవంత్ లేఖ

మొదటిపేజీ తరువాయి - సాధ్యమేనని సీఎం రేవంత్ లేఖలో వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ లలో సాగు, తాగు నీటి అవసరాలను తీర్చవచ్చని రేవంత్ రెడ్డి లేఖలో తెలిపారు. 148 మీటర్ల ఫుల్ రిజర్వాయర్ లెవల్ సరిపోదనీ, ఉత్తర జిల్లాల అవసరాలను లెక్కలోకి తీసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రతినిధులకు సమయం కేటాయించి సమావేశం ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. సియాసత్ ప్రకారం, రేవంత్ ప్రభుత్వం.. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించి తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ వంటి ఇతర బ్యారేజీలకు మార్చడంతో ఈ ప్రాజెక్టు వాయిదా పడింది. 150 మీటర్ల ఎత్తులో నిర్మాణం చేపట్టితే మహారాష్ట్రలో ఎక్కువ ముంపు ఉండదని, ఏవైనా ప్రభావిత ప్రాంతాలకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇది గ్రావిటీ ఆధారంగా నీటిని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు తరలించడానికి వీలు కల్పిస్తుంది, ఖర్చు తగ్గుతుంది. ఈ విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహాయం కోరుతూ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆదేశాలు ఇచ్చారు. ప్రాజెక్టు ద్వారా ఆదిలాబాద్ ప్రాంతంలో 1.5 నుంచి 2 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని అంచనా. ఇది ఉత్తర తెలంగాణ మెట్ట ప్రాంతాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. రేవంత్ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీకి కూడా లేఖ రాసి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో సహాయం కోరింది. ఫడ్నవీస్ నుంచి సానుకూల స్పందన వస్తే త్వరలో సమావేశం జరిగే అవకాశం ఉంది. ఈ అంతర్ రాష్ట్ర సమస్య పరిష్కారం తెలంగాణ రైతుల ఆశలను నెరవేరుస్తుంది. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు ప్రాణహిత-చేవెళ్ల పథకంలో కీలక భాగం. గతంలో 152 మీటర్ల ఎత్తు ప్రతిపాదించగా, మహారాష్ట్ర 148 మీటర్లకు మాత్రమే అంగీకరించింది. రేవంత్ ప్రభుత్వం 150 మీటర్లను సమస్యాత్మక పరిష్కారంగా చూస్తోంది. ఇది రెండు రాష్ట్రాల మధ్య సమన్వయానికి ఉదాహరణగా నిలుస్తుందని రాజకీయ విశ్లేషణలున్నాయి. తెలంగాణ ప్రభుత్వం జియో టెస్టింగ్, ఇతర సాంకేతిక అంశాలపై కూడా వేగం పెంచింది.

# మార్కెట్ రేసులో దూసుకుపోతున్న అదానీ పవర్!



మొదటిపేజీ తరువాయి - చేసుకుంది.

**దేశంలో 11వ స్థానానికి**

నేటి ట్రేడింగ్‌లో అదానీ పవర్ షేరు దాదాపు 3 శాతం లాభపడి రూ.252 వద్ద సరికొత్త 52 వారాల గరిష్ఠాన్ని తాకింది. ఈ భారీ పెరుగుదలతో కంపెనీ మొత్తం మార్కెట్ విలువ సుమారు రూ.4.85 లక్షల కోట్లకు చేరింది. అదే సమయంలో ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ రూ.4.72 లక్షల కోట్ల వద్దే నిలిచిపోయింది. దీంతో దేశంలోనే అత్యంత విలువైన కంపెనీల జాబితాలో అదానీ పవర్ 11వ స్థానానికి ఎగబాకింది.

**ఎల్‌నినో ఎఫెక్ట్**

దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలు అదానీ పవర్ షేర్లకు కలిసొచ్చాయి. ఎల్‌నినో ప్రభావం వల్ల తీవ్రమైన ఎండలు ముదరడంతో విద్యుత్ వినియోగం పెరిగింది. మే 22 నాటి గణాంకాల ప్రకారం.. ప్రపంచంలోని అత్యధిక ఉష్ణోగ్రత్తలు నమోదైన 100 నగరాల్లో 97 భారతదేశంలోనే ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో విద్యుత్ కంపెనీల షేర్లకు స్టాక్ మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఏర్పడింది.

**ఐటీ రంగంలో సంక్షోభం**

పవర్ రంగానికి డిమాండ్ పెరిగితే ఐటీ రంగానికి మాత్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ముప్పుగా మారింది. 'ఆంథ్రోపిక్' అనే ఏఐ స్టార్టప్ తెచ్చిన సరికొత్త క్లాడ్ కోవర్క్ ఏజెంట్ వల్ల సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు, మార్కెట్ దెబ్బతినే అవకాశం ఉందనే భయాలు మొదలయ్యాయి. ఫలితంగా ఈ ఏడాది ఇన్ఫోసిస్ షేర్లు ఏకంగా 29 శాతం మేర పతనమయ్యాయి.

# తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ మెనూ ఇదే

మొదటిపేజీ తరువాయి - మెనూలో బోండా, దోశ, పూరీ, మిల్లెట్ ఇడ్లీ, ఉప్మా ఉన్నాయి. రోజుకో వంటకాన్ని విద్యార్థులకు ఇవ్వనున్నారు. జూన్ 12న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. విద్యార్థులకు సరైన పోషకాలు అందించేలా మెనూను రూపొందించారు. ఈ ఫలహారాలలోకి చట్నీ, సాంబార్, మిక్స్ వెజిటెబుల్ కుర్మా వంటివి అందించనున్నారు. ఇంటర్ విద్యార్థులకు బలవర్ధక ఆహారాన్ని అందించేందుకు ఈ బ్రేక్ ఫాస్ట్ విధానాన్ని ఈ సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నారు. ఈ పథకం కోసం ప్రతి సంవత్సరం రూ.120 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. బ్రేక్ ఫాస్ట్ పథకం కింద రాష్ట్రంలోని 1.92 లక్షలమంది ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు మాత్రమే మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. కానీ తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారు. మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడంతో, దీనిని ఈ సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు.

# ప్రధాని మోదీతో 20 నిమిషాలు సీఎం విజయ్ భేటీ

**మొదటిపేజీ తరువాయి - ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని కోరారు. విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో వందేమాతరం గీతాన్ని మొదట పూర్తిస్థాయిలో ఆలపించారు. ఆ తర్వాత జాతీయ గీతం జనగణమన, తమిళ గీతాన్ని ఆలపించారు. ఈ నేపథ్యంలో విజయ్ తొలుత రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని కోరారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఏకపక్షంగా ఏ ప్రాజెక్టు నిర్మించినా అది కావేరీ జల ట్రైబ్యునల్, సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి విరుద్ధమని ప్రధాని మోదీ దృష్టికి సీఎం విజయ్ తీసుకువచ్చారు. అలాంటి మేకెదాటు ప్రాజెక్టుకు కేంద్రం అనుమతించకూడదని కోరారు. ఈ మేరకు జలశక్తి మంత్రిత్వ శాఖను ఆదేశించాలని కోరారు.**

# ఆశారాంకు జీవిత ఖైదు వెంటనే లొంగిపోవాలని ఆదేశం



మొదటిపేజీ తరువాయి - బయట ఉన్న 86 ఏళ్ల ఆశారాం వెంటనే అధికారుల ఎదుట లొంగిపోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, ఇదే కేసులో సహ నిందితులుగా ఉన్న శిల్పి, శరత్‌చంద్‌లను నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు విముక్తి కల్పించింది. జస్టిస్ అరుణ్ మోంగా, జస్టిస్ యోగేంద్ర కుమార్ పురోహిత్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. 2013 ఆగస్టులో జోధ్‌పూర్‌లోని తన ఆశ్రమంలో మైనర్ బాలికపై ఆశారాం లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. సుదీర్ఘ విచారణ అనంతరం జోధ్‌పూర్‌లోని ప్రత్యేక పోక్సో కోర్టు 2018 ఏప్రిల్ 25న ఆశారాంను దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆశారాం హైకోర్టును ఆశ్రయించారు. ఈ అప్పీల్‌పై 2026 ఫిబ్రవరి 16 నుంచి ఏప్రిల్ 20 వరకు హైకోర్టు రోజువారీ విచారణ జరిపి, తీర్పును రిజర్వ్ చేసింది. నేడు తుది తీర్పును వెల్లడించింది. విచారణ సమయంలో ఆశారాం తరఫు న్యాయవాదులు ఇది కట్టుకథ అని వాదించారు. బాధితురాలి తల్లిదండ్రుల వాంగ్మూలాల్లో వైరుధ్యాలు ఉన్నాయని, ఘటన జరిగిన రోజు రాత్రి ఆశారాంకు, బాధితురాలికి మధ్య ఎలాంటి ఫోన్ కాల్స్ జరగలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇవే సాక్ష్యాధారాలతో కొందరు సహ నిందితులు నిర్దోషులుగా విడుదలైనందున, ఆశారాంను కూడా దోషిగా పరిగణించలేరని వాదనలు వినిపించారు. అయితే, ప్రాసిక్యూషన్, బాధితురాలి తరఫు న్యాయవాది పి.సి. సోలంకి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. పోక్సో చట్టం ప్రకారం బాధితురాలి వాంగ్మూలమే శిక్ష విధించడానికి సరిపోతుందని, ఈ విషయాన్ని సుప్రీంకోర్టు పలుమార్లు స్పష్టం చేసిందని గుర్తుచేశారు. కేసును తప్పుదోవ పట్టించేందుకు సాక్షులపై దాడులు, హత్యలు జరిగాయని కూడా వారు కోర్టుకు తెలిపారు. ఆశారాం ఇప్పటికే గుజరాత్‌లోని గాంధీనగర్ ఆశ్రమంలో మరో మహిళపై అత్యాచారం కేసులో దోషిగా తేలి జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. ఆ కేసులో 2023 జనవరిలో ఆయనకు శిక్ష పడింది. వృద్ధాప్యం, అనారోగ్య కారణాలతో పలుమార్లు బెయిల్ కోసం ప్రయత్నించిన ఆయనకు, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైకోర్టు మధ్యంతర వైద్య బెయిల్ మంజూరు చేసింది. తాజా తీర్పుతో ఆయన మళ్లీ జైలుకు వెళ్లడం ఖాయమైంది.

# మాపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం




మొదటిపేజీ తరువాయి - మద్దతు ఇవ్వడం మానుకోవాలని డిమాండ్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్‌ఎస్‌సీ) వేదికగా పాకిస్థాన్‌పై భారత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత వంటి సూత్రాలను పాకిస్థాన్ యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. తమపై జరిగే ఉగ్రదాడుల నుంచి తమను తాము రక్షించుకునే పూర్తి హక్కు తమకుందని, పాకిస్థాన్ చర్యలకు తగిన పర్యవసానాలు ఉంటాయని గట్టిగా హెచ్చరించింది. చైనా అధ్యక్షతన జరిగిన యూఎన్‌ఎస్‌సీ బహిరంగ చర్చలో భారత శాశ్వత ప్రతినిధి, రాయబారి హరీశ్ పర్వతనేని మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేసిన ఆధారరహిత ఆరోపణలను తిప్పికొట్టారు. "స్వతంత్ర భారతదేశం ఏర్పడిన నాటి నుంచే, సరిహద్దు ఆక్రమణలతో పోరాడుతోంది. చట్టబద్ధంగా, తిరిగి మార్చలేని విధంగా భారత్‌లో విలీనమైన భూభాగాలను ఆక్రమించుకోవడానికి పాకిస్థాన్ ప్రయత్నిస్తూనే ఉంది" అని ఆయన చారిత్రక వాస్తవాలను గుర్తు చేశారు. "'భారత్‌ను వెయ్యి గాయాలతో రక్తమోడించాలనే' పాకిస్థాన్ సిద్ధాంతం, వారి డొల్ల మాటలను బట్టబయలు చేస్తోంది. సరిహద్దు ఉగ్రవాదం నుంచి మమ్మల్ని మేము రక్షించుకునే పూర్తి హక్కు భారత్‌కు ఉంది. దీనికి పాకిస్థాన్ తగిన పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని పర్వతనేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, మత ఛాందసవాదం, హింసాత్మక రాడికలిజం వంటి దుష్టశక్తులను పాకిస్థాన్ నిరంతరం ప్రోత్సహిస్తోందని, ఇకనైనా ఉగ్రవాదానికి అన్ని విధాలుగా మద్దతును శాశ్వతంగా నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు ఇదే చర్చలో పాకిస్థాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ అంశాన్ని, సింధు జలాల ఒప్పందాన్ని ప్రస్తావించారు. దీనికి భారత్ బలంగా బదులిచ్చింది. 2025 ఏప్రిల్ లో పహల్గామ్‌లో 26 మంది పౌరుల మరణానికి కారణమైన ఉగ్రదాడి తర్వాతే భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిందని గుర్తుంచుకోవాలి. ఈ దాడికి తామే బాధ్యులమని పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తొయిబా (లామ) అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించుకున్న విషయం తెలిసిందే.

అఖండ భూమి

గురువారం 28- 05 - 2026

## వైపాలెంలో అట్టహాసంగా డిజిటల్ మహానాడు

ఎరిక్షన్ బాబు , నాదెండ్ల బ్రహ్మం చౌదరి





**యర్రగొండపాలెం మే 27 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ –02 డిజిటల్ మహానాడు కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , కమ్మ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిషరించారు. నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని యల్ ఇ డి స్క్రీన్ లో వీక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి మిట్టపాలెం, ( టిడిపి గ్రామ్ పార్టీ అధ్యక్షులు నెమలి పురి. సురేష్, విధ్యుత్ కాంట్రాక్టర్ కేశనపల్లి. మల్లికార్జున, ) క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్), సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ల మల్లికార్జున, కో క్లస్టర్ ఇంచార్జ్ మల్లిపెద్ది రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్లస్టర్ -02 లో అట్టహాసంగా డిజిటల్ మహానాడు కార్యక్రమం

ఎరిక్షన్ బాబు , నాదెండ్ల బ్రహ్మం చౌదరి





**యర్రగొండపాలెం మే 27 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ -02 డిజిటల్ మహానాడు కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , కమ్మ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిషరించారు. నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని యల్ ఇ డి స్క్రీన్ లో వీక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి మిట్టపాలెం, ( టిడిపి గ్రామ్ పార్టీ అధ్యక్షులు నెమలి పురి. సురేష్, విధ్యుత్ కాంట్రాక్టర్ కేశనపల్లి. మల్లికార్జున, ) క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్), సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ల మల్లికార్జున, కో క్లస్టర్ ఇంచార్జ్ మల్లిపెద్ది రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వివిధ మేజర్, మైనర్ సాగునీటి వ్యవస్థల క్రింద 3,70,354 ఎకరాలకు ఖరీఫ్-2026 పంటలకు సాగునీటి విడుదల







**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మే 27 (అఖండ భూమి న్యూస్):** నీరు విడుదల చేసే లోపు అన్ని వ్యవస్థలలో 24 కోట్ల నిధులతో 490 డిసిల్టింగ్, డివీడింగ్ పనులు, 10 కోట్ల నిధులతో 201 తుఫాను నష్టాల పునరుద్దరణ పనులు పూర్తి చేయాలి. గోదావరి తూర్పు డెల్టా, పిబిసిల క్రింద జూన్ 1 నుండి, ఏలేరు, పంపా క్రింద జూలై మొదటి వారంలోను, పుష్కర లిఫ్ట్ క్రింద రెండవ వారంలోను, సుబ్బారెడ్డి సాగర్ క్రింద ఆగష్టు రెండవ వారంలోను నీటి విడుదల తూర్పు డెల్టా రైతులు జూన్ 10 నుండి నెలాఖరు లోపు నారుమళ్లు, జూలై నెలాఖరులోపు వరినాట్లు పూర్తి చేసుకోవాలి. అధిక ఉష్ణోగ్రతలు, వర్షాభావ సూచన దృష్ట్యా నేరుగా విత్తే విధానం వద్దు. స్వల్పకాలిక వరి వంగడాల సాగే చేపట్టాలి. జిల్లా కలెక్టర్, ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.

## జాతీయ అర్హత పరీక్ష నీట్ నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు

11 పరీక్షా కేంద్రాల్లో జూన్ 21న కాకినాడ జిల్లాలో నీట్-2026 పరీక్ష..

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్





**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మే 27 (అఖండ భూమి న్యూస్):** వచ్చే నెల జూన్ 21వ తేదీన జిల్లాలో నిర్వహించనున్న జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్-2026)ను అత్యంత పగడ్బందీగా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

# వైపాలెంలో విద్యార్థులను ఆకట్టుకున్న ఇన్ఫోసిస్ స్కిల్ డెవలప్మెంట్ బస్

రోబోటిక్స్, AI పై ప్రత్యేక అవగాహన కల్పించిన సాంకేతిక నిపుణులు...ఎవోకే ఆంజనేయులు






**వైపాలెం, మే 27 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సౌజన్యంతో, ఇన్ఫోసిస్ సంస్థ నిర్వహించిన స్కిల్ డెవలప్మెంట్ బస్ ద్వారా మొబైల్ ల్యాబ్ ఈ రోజు వైపాలెం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి ( ఎంఈఓ ) ఆంజనేయులు ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏ), రోబోటిక్స్, డిజిటల్ టెక్నాలజీ వంటి అంశాలు భవిష్యత్‌లో కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఈ అవకాశాలను వినియోగించుకుని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి వారి ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ సంస్థ ఏర్పాటు చేసిన ప్రత్యేక స్కిల్ డెవలప్మెంట్ బస్‌లో ఆధునిక సాంకేతిక పరికరాలు, డిజిటల్ లెర్నింగ్ మోడల్స్, రోబోటిక్స్ నమూనాలు, ఏఐ ఆధారిత ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. 8,9,10 వ తరగతి విద్యార్థులు సుమారు 125 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి బ్యాచ్‌కు 25 మంది చొప్పున విద్యార్థులను బస్‌లోకి అనుమతించి, అక్కడ ఉన్న సాంకేతిక నిపుణులు వివిధ స్కిల్ డెవలప్మెంట్ యాక్టివిటీలపై వివరంగా అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా రోబోటిక్స్ ఎలా పనిచేస్తుంది, ఆర్టిఫికల్ ఇంటెలిజెన్స్ ఉపయోగాలు ఏమిటి, భవిష్యత్ ఉద్యోగాల్లో టెక్నాలజీ ప్రాముఖ్యత వంటి అంశాలను విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ ద్వారా చూపించి వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా పరిశీలిస్తూ సాంకేతిక నిపుణులను ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ విజయ కుమారీ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగరాణి, బాదరయ్య, వీరాచారి, ఉపాధ్యాయులు, సారథి జ్యోతి ప్రసాద్, రంగే నాయక్, బాపూజీ, నాగార్జన శ్రీనివాస్, బాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాలతో డిజిటల్ హంగులతో పెదపళ్ల, చెముడులంక లలో ఘనంగా టిడిపి మహానాడు





**ఆలమూరు, మే 27 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలంలో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు ఈసారి సరికొత్త డిజిటల్ హంగులతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ పెదపళ్ల, చెముడులంక గ్రామాలు పసుపు వర్ణంతో కళకళలాడాయి. గ్రామాలన్నీ టిడిపి జెండాలు, ఫ్లెక్సీలు, పార్టీ నినాదాలతో మారుమోగిపోయాయి. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు క్లస్టర్--10 పరిధిలో పెదపళ్లలోని ఎస్‌బీపీ కే సత్యనారాయణరావు కళ్యాణ మండపం వద్ద, క్లస్టర్--9 పరిధిలో చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపం వద్ద మహానాడు కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆధునిక డిజిటల్ స్క్రీన్‌ల ఏర్పాటు ద్వారా పార్టీ రాష్ట్రస్థాయి మహానాడు కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారంలా వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెముడులంకలో ఎమ్మెల్యే తనయుడు బండారు సంజీవ్ పాల్గొని తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి మహానాడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా నందమూరి తారకరామారావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి డిజిటల్ స్క్రీన్‌లపై ప్రసారమైన మహానాడు సమావేశాలను వీక్షించారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని కార్యకర్తలు ఆసక్తిగా వీక్షిస్తూ పలుమార్లు హర్షధ్వానాలు చేశారు. అదే విధంగా పెదపళ్లలో టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు "జై తెలుగుదేశం", "జై చంద్రబాబు" నినాదాలతో ప్రాంతాన్ని మారుమోగించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎన్టీఆర్ ఆశయాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మహానాడు కార్యక్రమాలకు హాజరైన కార్యకర్తలకు మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. గ్రామాలన్నీ పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరణలు, పసుపు జెండాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమాల నిర్వహణలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నారు.

క్లస్టర్--9 ఇన్‌చార్జ్‌లు నాగిరెడ్డి వెంకటరత్నం, మెర్ల గోపాలస్వామి, క్లస్టర్--10 ఇన్‌చార్జ్‌లు సలాది నాగేశ్వరరావు, వంటిపల్లి సతీష్ సమన్వయంతో మహానాడు వేడుకలు సజావుగా కొనసాగుతున్నాయి. టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ఎప్పటికప్పుడు రెండు క్లస్టర్లలో జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తూ పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తున్నారు. మహానాడుతో ఆలమూరులో టిడిపి శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసిందని నాయకులు పేర్కొన్నారు.

# జగ్గంపేట నియోజకవర్గంలో డిజిటల్ మహానాడు వైభవం ఎల్ఈడీ స్క్రీన్లపై వర్చువల్ గా వీక్షించిన జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా, జగ్గంపేట మే 27 (అఖండ భూమి న్యూస్):**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు 2026 కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహంలో డిజిటల్ మహానాడు అత్యంత వైభవంగా నిర్వహించబడింది. క్లస్టర్ 8 ఇన్చార్జి బస్వా చిన్నబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్లపై డిజిటల్ మహానాడును వర్చువల్ గా వీక్షించారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం జగ్గంపేట క్షత్రియ పరిషత్ లో నిర్వహించిన జగ్గంపేట క్లస్టర్ ఇన్చార్జి దేవరపల్లి మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మహానాడు, జగ్గంపేట లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్ లో కిర్లంపూడి 10 క్లస్టర్ ఇంచార్జ్ పాఠం శెట్టి మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మహానాడు, గండేపల్లి మండలం ఉప్పలపాడు క్లస్టర్ ఇన్చార్జి అడబాల భాస్కరరావు ఆధ్వర్యంలో జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన డిజిటల్ మహానాడు లోను ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, ఇంధన పొదుపు లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 1883 క్లస్టర్లలో డిజిటల్ మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గంలోనే 12 క్లస్టర్లలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని పేర్కొన్నారు. వాహనాల రాకపోకలు తగ్గినప్పటికీ కార్యకర్తల్లో ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదని, డిజిటల్ విధానం ద్వారా ఇంధనంతో పాటు సమయం, వ్యయం కూడా ఆదా అవుతోందని వివరించారు. తెలుగుదేశం పార్టీ లక్ష్యాలు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపకు చేర్చడమే మహానాడు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. సాంకేతికతను వినియోగించుకుని పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా టిడిపి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాయకంపల్లి క్లస్టర్ 6 లో అంగరంగ వైభవంగా డిజిటల్ మహానాడు 2026 నిర్వహణ

**కాకినాడ జిల్లా, గండేపల్లి మే 27 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం నాయకంపల్లి క్లస్టర్ 6 లో డిజిటల్ మహానాడు 2026 కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. క్లస్టర్ ఇన్చార్జి పాలకుర్తి ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జి పాలకుర్తి ఆదినారాయణ మాట్లాడుతూ డిజిటల్ మహానాడు 2026 విశేషాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు దూరదృష్టి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సాంకేతిక పరిజ్ఞానంతో యువతను చైతన్యపరుస్తున్న తీరు స్ఫూర్తిదాయకమని తెలిపారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు.



అలాగే కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సంస్థాగత నిర్మాణం, క్యాడర్‌ను సమన్వయం చేస్తున్న విధానం పార్టీ బలోపేతానికి దోహదపడుతోందని వివరించారు. డిజిటల్ మహానాడు వేదికగా పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ పథకాలు, భవిష్యత్ కార్యాచరణను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు రూపొందించిన ప్రణాళికను ఆదినారాయణ వివరించారు. సాంకేతికతను వినియోగించి ప్రతి గడపకు తెలుగుదేశం విధానాలను చేరవేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల వైస్ ఎంపీపీ కుంచే రాజా, జిల్లా మాజీ మీడియా కోఆర్డినేటర్ ఉండవల్లి వీర్రాజు, నీటి సంఘంచైర్మన్ పాలకుర్తి లక్ష్మీపతిరావు, టిడిపి నాయకులు ఉండవల్లి చందు, పెనుమర్తి భాస్కరరావు, బిక్కిన వెంకట్రావు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లిశాల 4వ క్లస్టర్ లో డిజిటల్ మహానాడు ఘనంగా నిర్వహణ

ముఖ్యఅతిథిగా జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరు





**కాకినాడ జిల్లా, జగ్గంపేట, మే 27 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం మల్లిశాల 4వ క్లస్టర్ డిజిటల్ మహానాడు 2026 వేడుకలు మంగళవారం రాజపూడి చెల్లా నాగేశ్వరరావు ఫంక్షన్ హాల్లో అత్యంత వైభవంగా జరిగాయి. క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత జ్యోతుల నవీన్ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారమైన చంద్రబాబు ప్రసంగాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు.

**మహానాడుపై జ్యోతుల నవీన్ కీలక వ్యాఖ్యలు:** ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ "మహానాడు అంటే తెలుగుదేశం పార్టీకి పండుగ. కార్యకర్తల శక్తిని ప్రపంచానికి చాటే వేదిక ఇది. డిజిటల్ మహానాడు ద్వారా ప్రతి గ్రామంలోని కార్యకర్తను నేరుగా అధినేతతో అనుసంధానం చేస్తున్నాం. ఎన్టీఆర్ ఆశయ సాధనకు, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి. వర్కింగ్ ప్రెసిడెంట్ యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలోరాబోయే రోజుల్లో టిడిపి గెలుపు చారిత్రాత్మకం గా ముందుకు సాగేలా ఈ డిజిటల్ మహానాడు బాటలు వేసింది" అని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి క్లస్టర్ వ్యవస్థ కీలకమని, ప్రతి ఇంటికి టిడిపి సిద్ధాంతాలను తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు, రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బు, కో క్లస్టర్ ఇంచార్జ్ కొల్లు రామకృష్ణ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి లక్ష్మణరావు యూనిట్ ఇన్చార్జులు వెలిశెట్టి శ్రీనివాసరావు, కేసినిడి శ్రీనివాసరావు, ముంద్రు ఎర్రబాబు , గల్లా శ్రీను, చల్లా రాము, కమ్మిల వెంకన్నకాపు, పోట్రు కృష్ణ, పోట్రు రాముడు, వల్లెపు అన్నవరం, దాసరి త్రిమూర్తులుపాల్గొన్నారు. మల్లిశాల, వెంగయ్యమ్మపురం, రాజపూడి, కృష్ణాపురం, గోవిందపురం, మన్యంవారిపాలెం, సీతారామపురం, జె.కొత్తూరు గ్రామాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై డిజిటల్ మహానాడును విజయవంతం చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా జరిగాయి.

# పారిశుధ్య కార్మికుడిపై కత్తితో దాడి చేసిన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి:సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్

నిందితుడిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలి --

గ్రామ బహిష్కరణ చేయాలి

మద్యం -- గంజాయి మాఫియాపై కఠిన

చర్యలు తీసుకోవాలి





**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) మే 27 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీలో మంగళవారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో జరిగిన దారుణ ఘటనలో మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు ఏ. వెంకటేష్ (40), తండ్రి పకీరప్ప, తీవ్ర కత్తిపోట్లకు గురై ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఏ. వెంకటేష్ కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు రమేష్, నరేష్ ఉన్నారు. సోమవారం సాయంత్రం నరేష్ స్థానిక బాలురతో కలిసి క్రికెట్ ఆడుతున్న సమయంలో మరో యువకుడు గిరితో చిన్నపాటి వాగ్వాదం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి పరిస్థితిని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్న సమయంలో, అదే ప్రాంతంలో మద్యం మరియు గంజాయి సేవిస్తూ ఉన్న పవన్ కుమార్ అనే వ్యక్తి ఆకస్మికంగా అక్కడికి వచ్చి విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో ఏ. వెంకటేష్ తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో కుప్పకూలిపోయారు. స్థానికులు వెంటనే ఆయనను కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ప్రస్తుతం ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించగా, ఆరోగ్య పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉందని వైద్యులు తెలిపారు. కనీసం 24 గంటలు గడిచే వరకు ఏమీ చెప్పలేమని డాక్టర్లు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. చికిత్స పొందుతున్న బాధితుడు ఏ. వెంకటేష్ను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజ్ పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కళ్యాణదుర్గం పట్టణంలో మద్యం మాఫియా, గంజాయి మాఫియా విపరీతంగా పెరిగిపోవడం వల్ల సామాన్య ప్రజలు, కార్మికులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎటువంటి సంబంధం లేని పారిశుధ్య కార్మికుడిపై కత్తితో దాడి చేయడం అత్యంత అమానుషమని, ఈ ఘటనను సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పోలీసులు వెంటనే నిందితుడు పవన్ కుమార్ను అరెస్ట్ చేసి భారతీయ న్యాయ సంహిత (దీఛీూ) ప్రకారం హత్యాయత్నం కేసు మరియు ఆయుధాలతో దాడికి సంబంధించిన సంబంధిత సెక్షన్లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిందితుడిపై తక్షణమే రౌడీషీట్ ఓపెన్ చేసి, ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్న ఇలాంటి వ్యక్తులను గ్రామ బహిష్కరణ చేయాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను కోరారు. జిల్లాలో బెల్ట్ షాపులు, అక్రమ మద్యం విక్రయాలు, గంజాయి వినియోగం విస్తృతంగా పెరిగిపోవడం వల్ల యువత దారితప్పుతోందని, రోజూ ఇలాంటి దాడులు, గొడవలు, హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే బెల్ట్ షాపులు, గంజాయి మాఫియాపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వన్నూరు స్వామి, బాబు, డి. ప్రసాద్, అంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# మన్నెంకొండలో మరో ఆధ్యాత్మిక ఆకర్షణ


శ్రీకృష్ణుడి విగ్రహ స్థాపనకు స్థల పరిశీలన

భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా

అభివృద్ధి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి







**మహబూబ్‌నగర్, మే 27 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా పేరుగాంచిన మన్నెంకొండ దేవస్థానం మరింత వైభవాన్ని సంతరించుకోనుంది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న శ్రీకృష్ణ భగవానుడి విగ్రహ స్థాపనకు సంబంధించి బుధవారం స్థల పరిశీలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి టూరిజం శాఖ అధికారులతో కలిసి ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి విగ్రహ స్థాపనకు అనువైన ప్రాంతాలను పరిశీలించారు. విగ్రహం ఏర్పాటు ద్వారా భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా, ఆలయ సౌందర్యం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని పార్కింగ్, విశ్రాంతి కేంద్రాలు, తాగునీటి వసతి, క్యూలైన్లు, పర్యాటక సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన్నెంకొండ దేవస్థానం తెలంగాణలోనే అత్యంత ప్రాచీన, విశిష్ట ఆధ్యాత్మిక కేంద్రాలలో ఒకటిగా నిలిచిందన్నారు. నిత్యం వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. శ్రీకృష్ణుడి విగ్రహ స్థాపనతో ఈ క్షేత్రానికి మరింత ప్రత్యేకత చేకూరుతుందని, యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. అలాగే మన్నెంకొండ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక--పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేవస్థాన అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. తదనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణం భక్తుల గోవింద నామస్మరణలతో మార్మోగింది. కార్యక్రమం మొత్తం భక్తిశ్రద్ధల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఆలయ చైర్మన్ అలహరి మధుసూదన్, నాయకులు సుధాకర్ రెడ్డి, మల్లు అనిల్ రెడ్డి, కార్పొరేటర్లు, దేవస్థానం అధికారులు, టూరిజం శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో రైతులకు నష్టం కలగకుండా వేగంగా ధాన్యం మిల్లులకు తరలించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 27 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో కొనసాగుతున్న వరి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి గ్రామంలో ఉన్న గురు రాఘవేంద్ర రైస్ మిల్‌ను తనిఖీ చేసి, ధాన్యం నిల్వలు, రవాణా , మిల్లింగ్ ప్రక్రియపై అధికారులతో సమీక్ష చేసి ప్రతి రోజు కనీసం 15 లారీల ధాన్యం దించుకోవాలి అని మిల్లర్ లను ఆదేశించారు. అనంతరం శాబ్దిపూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. సదాశివనగర్ మండలంలోని అడ్లూరి ఎల్లారెడ్డి వరి కొనుగోలు కేంద్రం, శ్రీ మన్నారాయణ రైస్ మిల్‌లను పరిశీలించారు. అకాల వర్షాల కారణంగా జిల్లాలో సుమారు 1,100 మెట్రిక్ టన్నుల వరి పంట దెబ్బతిన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 3,78,000 మెట్రిక్ టన్నుల వరి సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఇందులో ప్రస్తుతం 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలో ఉన్నట్లు పేర్కొన్నారు. వర్షాల వల్ల ధాన్యం తడవకుండా వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నీరు నిల్వ ఉండకుండా కంధకం కాలువలు ఏర్పాటు చేయాలని, ధాన్యం కుప్పలను టార్పాలిన్‌లతో క్రింది నుండి పైకి, పైనుండి క్రిందకు కప్పి ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్ ,సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డి ఎంశ్రీకాంత్, తహశీల్దార్లు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మహానాడు వేడుకలు



**త్రిపురాంతకం మే 27 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మహానాడు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మొత్తం 11 క్లస్టర్లలో వర్చువల్ విధానంలో రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల కోసం విస్తృత ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా త్రిపురాంతకం మండలం మిట్టపాలెం గ్రామం నాయకులు కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు... ఈసారి "స్త్రీ శక్తి" థీమ్తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ మహానాడును, పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి హైబ్రిడ్ మోడల్లో ప్రసారం చేస్తుండగా, ప్రతి క్లస్టర్లో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా కార్యకర్తలు వీక్షించారు

## మహానాడు ద్వారా పార్టీ మరింత బలోపేతం

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి.



**జి.మాడుగుల, మే 27 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల గ్రామంలో మంగళవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ "మహానాడు" తొలి రోజు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మంతల కొండలరావు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎల్ఈడి స్క్రీన్ ద్వారా మహానాడు వర్చువల్ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొన్నారు. గ్రామస్థాయి సమస్యలను తీర్మానాల రూపంలో రాష్ట్ర నాయకత్వానికి పంపించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం అబ్జర్వర్ కొణతాల నాగరత్నం, మాజీ ఎంపిపి బొర్రా విజయరాణి జి.మాడుగుల మండల పరిషత్ అధ్యక్షులు లొంబోరి అప్పలరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఉపాధ్యక్షుడు సోమెల చిట్టిబాబు, జి.మాడుగుల పిఎసిఎస్ డైరెక్టర్ కిముడు కళ్యాణం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పర్సన్ గబ్బాడి శాంతి కుమారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్. నాగబ్బాయి, పి.బీమ్ బాబు, పిన్నయ్య, క్లస్టర్ ఇన్ ఛార్జ్ చిరంజీవి నాయుడు, కె. భీమ్ బాబు,శ్రీను, బాలయ్య దొర, నారాయణరాజు, సర్పంచ్ కృష్ణమూర్తి, ఎం.లక్ష్మణ్ రావు,సింహాచలం,నితిన్,సిసింద్రీ,చిన్న ,అలాగే పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## గణిత శాస్త్ర అధ్యాపకురాలు కస్ప శ్రీలత కు డాక్టరేట్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మర్కల్ గ్రామం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్ ) నందు గణిత శాస్త్ర అధ్యాపకురాలుగా పని చేస్తున్న కస్ప శ్రీలత హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంకా శాస్త్ర విభాగం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి షేరి పర్యవేక్షణలో "నానో ద్రవాలు, హైబ్రిడ్ నానో ద్రవాలు అయస్కాంత ద్రవగతి ప్రవాహ విశ్లేషణ " అనే అంశం పై పరిశోధన చేసి, పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు గాను గౌరవ డాక్టరేట్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, అధ్యాపక బృందం శ్రీలతను అభినందించారు.

## బక్రీద్ వేళ గోవుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం

కోయిలకొండ ఎక్స్‌రోడ్ చెక్‌పోస్ట్ వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు






**మహబూబ్‌నగర్, మే 27 (అఖండ భూమి న్యూస్):** బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ అప్రమత్తమైంది. జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య కోయిలకొండ ఎక్స్‌రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను బుధవారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఆయన పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గోవుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణా నివారణకు పోలీస్ శాఖ, పశుసంవర్ధక శాఖ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బందితో పాటు పశుసంవర్ధక శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు.

## బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా శుభాకాంక్షలు




**వికారాబాద్, మే 27 (అఖండ భూమి న్యూస్):** బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లాలోని ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, త్యాగం, సహనం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ఈద్గాలు, మసీదుల వద్ద ప్రార్థనలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ తరఫున విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ రద్దీ, వాహనాల ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. జిల్లాలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమాచారం తెలిసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, లేక డయల్-100కు ఫోన్ చేయాలని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే పండుగను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించగలమని ఆమె పేర్కొన్నారు.

అఖండ భూమి

గురువారం 28- 05 - 2026

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలోని ఆయా రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం తనిఖీ చేశారు. ఉగ్రవాయి గురు రాఘవేంద్ర రైస్ మిల్, శబ్దీపూర్ వరి కొనుగోలు కేంద్రం, అడ్లూరు ఎల్లారెడ్డి కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న వేసవి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**త్రిపురాంతకం మే 27 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వేసవి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ బొందలపాటి చిన్న వెంకటస్వామి సారథ్యంలో నీలం ఇసాక్, చింతకుంట్ల రాజారావు, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రసవత్తంగా జరుగుతున్నాయి. మొదటి బ్యాటింగ్ చేసిన చందవరం టీం 56 పరుగులు చేసింది. అనంతరం సైదా టీం 57 పరుగులు సాధించి విజయం సాధించింది. మ్యాన్ అఫ్ ది మ్యాచ్ ను కిట్టుకు చిన్న వెంకట స్వామి మరియు గొట్టిముక్కుల నాసరయ్య చేతుల మీదగా అందజేశారు.

## క్లస్టర్-3 ఇంచార్జి బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో మహానాడు వర్చువల్ సమావేశాలు

ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,జ్యోతుల నవీన్,మీసాల రాజు



**ఏలేశ్వరం, మే 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనల మేరకు వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో పట్టణ టీడీపీ అధ్యక్షులు మూది నారాయణ స్వామి,క్లస్టర్-3 ఇంచార్జి బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సమావేశాలకు ఎమ్మెల్సీ కరణం ధర్మశ్రీ,జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్,మీసాల రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు, దివంగత నేత వరుపుల రాజా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని బూత్ కమిటీ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్టీఆర్ "కూడు, గూడు, గుడ్డ" నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. ఆ సిద్ధాంతాలను కొనసాగిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు.యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని, కార్యకర్తల్లో మరింత నమ్మకం పెరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జొన్నాడ వీరబాబు,వాగు రాజేష్,మామిడి లలిత,ఎండగుడి నాగబాబు,పెంద్ర శ్రీను,కోణాల వెంకటరమణ,రాయుడు చినా , రాతిక్రింది సతీష్,పతివాడ అఖిలేష్,కిలారి రామచంద్రరావు, జిత్తుక శ్రీను,శంఖాని బాబ్జి,కరోతి గాంధీ,బుర్ల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెర్నేకల్ మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు

ఆలూరు జనసేన ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్ప





**దేవనకొండ, మే 27 (అఖండ భూమి న్యూస్):** తెర్నేకల్ గ్రామంలో గత మూడు దశాబ్దాలుగా వేధిస్తున్న మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆలూరు జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప చొరవతో జిల్లా ఉన్నతాధికారులు మంగళవారం గ్రామంలో పర్యటించారు. లక్ష్మమ్మ గుడి నుండి రెడ్డెళ్ల చెరువు వరకు నిలిచిపోయిన మురుగునీరు, దానివల్ల వ్యాపిస్తున్న దుర్వాసనపై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు డిపిఓ భాస్కర్, పంచాయతీరాజ్ ఎస్ ఈ ప్రభాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, గత 30 ఏళ్లుగా ఈ సమస్య పరిష్కారం కాకుండా అలాగే ఉందని, తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని అధికారులను కోరారు. జనసేన నాయకుడు వెంకప్ప చొరవతో గ్రామంలో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయని, ఈ మురుగునీటి సమస్యపై కూడా ఆయన అధికారులతో సంప్రదింపులు జరిపి హామీ పొందారని గ్రామస్తులు వివరించారు. అధికారులు స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో సమస్య తీవ్రతను గుర్తించామని, తక్షణమే శాశ్వత పరిష్కార మార్గాలతో కూడిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ ఆమోదం కోసం పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, డిప్యూటీ ఎంపీడీవో గోపాల్, ఇంజనీరింగ్ అధికారులు మురళీ, ఉదయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, మరియు జనసేన కార్యకర్తలు పెద్ద లక్ష్మన్న, చిన్న లక్ష్మన్న, రామాంజనేయులు, సుధాకర్, వడ్డే పెద్దయ్య, టిడిపి కార్యకర్తలు చిన్న రాముడు, నగేష్, జాన్సన్ బాబు, లతీఫ్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడిలో ఘనంగా డిజిటల్ మహానాడు

క్లస్టర్-11 ఇంచార్జి కుర్ల చినబాబు ఆధ్వర్యంలో నిర్వహణ

మహానాడు లైవ్ వీక్షించిన జ్యోతుల నవీన్ కుమార్

డిజిటల్ మహానాడుతో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం

**కిర్లంపూడి,(అఖండభూమి న్యూస్ మే 27):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలోని క్లస్టర్ 11 పరిధిలో కుర్ల చిన్నబాబు అధ్యక్షతన నిర్వహించిన డిజిటల్ మహానాడు లైవ్ వీక్షణ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆదేశాల మేరకు కిర్లంపూడి క్లస్టర్ -11 ఇంఛార్జ్ కుర్ల చినబాబు ఆధ్వర్యంలో తోట గోపాలకృష్ణ కళ్యాణమండపంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ప్రాంగణం పసుపు మయంగా,పసుపు జెండాలతో,పార్టీ నినాదాలతో సందడిగా మారింది.ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన టీడీపీ శ్రేణులు పార్టీ అధినేతల ప్రసంగాలకు హర్షధ్వానాలతో స్పందించారు.మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను జ్యోతుల నవీన్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.మహానాడు ద్వారా పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రజలకు చేరువవుతున్నాయని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నాయకత్వం ఇచ్చిన దిశానిర్దేశాలతో పార్టీ మరింత బలపడుతుందనే విశ్వాసాన్ని టీడీపీ శ్రేణులు వ్యక్తం చేశాయి.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి చదరం చంటిబాబు,తూము కుమార్,గుడాల రాంబాబు, కాళ్ళ వెంకటేష్,గౌతు చినబాబు,ఆళ్ల బాబులు,గండే చినకాశీ,గండే చల్లారావు, ఎరికిరెడ్డి బాబ్జి,వేలంక, సింహాద్రిపురం,కిర్లంపూడి టౌన్ అధ్యక్షులు ఇంటి చెల్లారావు, కాకిలేటి జయబాబు,మద్దాల మణికంఠ స్వామి తదితరులు పాల్గొన్నారు.





# గొల్లపల్లి బుజ్జి,జ్యోతుల పెదబాబు ఆధ్వర్యంలో హైబ్రిడ్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు

ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,జ్యోతుల నవీన్

**ఏలేశ్వరం, మే 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో ఎన్ కన్వెన్షన్ హాల్లో హైబ్రిడ్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు ఘనంగా నిర్వహించారు.మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు మరియు ఎంపీపీ,క్లస్టర్-1 ఇంచార్జి గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు,దివంగత వరుపుల రాజా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.తదుపరి మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని బూత్ కమిటీ కన్వీనర్లు,కో-కన్వీనర్లు,తెలుగు దేశం పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు,అభిమానులు కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలవాలనే సంకల్పంతో "కూడు,గూడు,గుడ్డ" నినాదంతో అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు.అదే ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా పార్టీని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు.యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో పార్టీకి నూతన ఉత్సాహం వచ్చిందని,కార్యకర్తల్లో మరింత ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ 2 ఇంచార్జి ధనేకుల భద్రరావు,కో కన్వీనర్లు





బస్సా మహాలక్ష్మి ప్రసాద్,కోరుకొండ నూకరాజు,మండల తెలుగు యువత పెంటకోట శ్రీధర్,నాయకులు సూతి బూరయ్య,పసల సూరిబాబు,చిక్కాల లక్ష్మణరావు,బుద్ధ సూర్య ప్రకాష్,బుద్ధ ఈశ్వరరావు,కొప్పుల బాబ్జి,సూతి వీర ప్రభాకర్,మైరాల కనకారావు,జిగటాపు సూరిబాబు,అరక రాజు,నూకతాటి ఈశ్వరుడు పాల్గొన్నార.

# పండుగ వాతావరణంలో టిడిపి మహానాడు


వైసిపి అసత్య ప్రసారాలను తిప్పికొట్టేందుకు తీర్మానం

ఆసక్తిగా వీక్షించిన టిడిపి కార్యకర్తలు

టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి" తోట దొరబాబు "



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 27 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహానాడు పసుపు పండుగ వాతావరణం చోటు చేసుకుంది. మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలువురు నాయకులు ప్రసంగించిన ప్రసంగాలను కార్యకర్తలు లైవ్ లో వీక్షించారు. ఇందులో ఇవ్వగలం లో నారా లోకేష్ ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని నేతలు సంతోషం వ్యక్తం చేశారు



అదే సమయంలో వైఎస్ఆర్సిపి అసత్య ప్రసాదాలను తిప్పికొట్టేందుకు ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని నాయకులు సూచించారు. రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న తల్లికి వందనం అన్నదాత సుఖీభవ స్త్రీ శక్తి ఎన్టీఆర్ భరోసా, ఉచిత బస్సు సౌకర్యం పథకాలను గుర్తు చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలా అనేక అంశాలను తీర్మానాలు చేయడంతో టీడీపీ కార్యకర్తల్లో జోష్ నెలకొంది. ఏది ఏమైనా మండలంలో మొదటి రోజు మహానాడు సభ విజయవంతం కావడంతో టిడిపి కార్యకర్తలు నూతన ఉత్తేజం నెలకొంది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి క్లస్టర్ ఇన్చార్జిలు బోనంగి సత్యవతి ఎస్ మీనా కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ సుమ్మర్ల సాంబశివరావు మాజీ ఎంపీటీసీ శివరామరాజు రాజేంద్రపాలు మాజీ సర్పంచ్ పీతా సింహాచలం బంటు లక్ష్మణ్ మాజీ సర్పంచ్ శంకర్రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోకల దేవి శ్రీరాములు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్లస్టర్-7 ఇంచార్జి వెన్నా శివ ఆధ్వర్యంలో ఘనంగా డిజిటల్ మహానాడు ప్రత్యక్ష ప్రసారం

లైవ్ తిలకించిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,నియోజకవర్గ పరిశీలికురాలు విజయలక్ష్మి



**మే 27 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ మహానాడు కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు డిజిటల్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు ఘనంగా నిర్వహించారు.7వ క్లస్టర్ ఇంచార్జ్,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో అన్నవరం కేకే ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై డిజిటల్ మహానాడును వర్చువల్ గా వీక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,నియోజకవర్గ పరిశీలకురాలు పి విజయలక్ష్మి హాజరై టిడిపి శ్రేణులతో కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు.అలాగే కార్యక్రమానికి శంఖవరం క్లస్టర్ నుంచి నుంచి బూత్ కన్వీనర్లు కో,కన్వీనర్లు,భారీగా కార్యకర్తలు,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని తిలకించారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ తమ నాయకుడు సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంధన పొదుపు లక్ష్యంగా డిజిటల్ మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు.తెలుగువాడు ఆత్మగౌరవం చాటిన పార్టీ తెలుగుదేశమేనని,పేదవానికి కూడు,గూడు,గుడ్డ నినాదంతో పార్టీ స్థాపించిన అతి తక్కువ కాలంలోనే అధికారం చేపట్టిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గాబు కృష్ణమూర్తి,సాదనాల లక్ష్మీ బాబు,కంచిబోయిన శ్రీను,కేళంగి జన,రౌతు శివ,గాబు శివ,జ్యోతుల శివ,కొయ్యా రమణ తదితరులు పాల్గొన్నారు

## ఏవో జోకా అమృత రైతు సేవా కేంద్రంలో రైతులకు అవగాహన సమావేశం



**ప్రత్తిపాడు, మే 27 (అఖండ భూమి న్యూస్):** ప్రతిపాడు మండలంలోని రైతు సేవా కేంద్రంలో బుధవారం ఏవో జోకా అమృత రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆమె రైతులకు పలు ముఖ్య సూచనలు తెలియజేశారు.రైతులు తప్పనిసరిగా దమ్ములో పొటాష్ ఎరువులు వాడాలని సూచించారు.పొటాష్ ఎరువులు వాడడం వల్ల మొక్కలకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి పంట ఆరోగ్యంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు.అలాగే దమ్ములో సూపర్ ఎరువులు కూడా వాడాలని తెలిపారు.ప్రతి మూడు పంటలకు ఒకసారి ఎకరానికి 20 కిలోల జింక్ ఎరువును తప్పనిసరిగా వేయాలని రైతులకు సూచించారు.ఇది నేల సారాన్ని పెంచి,పంట దిగుబడిని మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రతి రైతు ఈ సంవత్సరంలో తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని అవగాహన కల్పించారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటలకు జరిగే నష్టాన్ని తగ్గించడంలో పంటల బీమా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రత్తిపాడు రైతు సేవా కేంద్రంలో ముందస్తుగా 20 టన్నుల యూరియా నిల్వ చేయడం జరిగిందని ఏవో జోకా అమృత తెలిపారు.అలాగే పీఎండీఎస్ కిట్లు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై మరింత అవగాహన కల్పించడం జరిగింది.

# పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి అన్న ఎన్టీఆర్

ఎమ్మెల్యే యరపతినేని

మాచవరం పిల్లుట్లలో మహానాడు 2026

వర్చువల్ కార్యక్రమం

**మాచవరం మే 27 (అఖండ భూమి న్యూస్):** పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మాచవరం మండలం మాచవరం మునుసూబు కళ్యాణమండపంలో పిల్లుట్ల జీవి జీకే ఆర్ ఎస్టేట్లో నిర్వహించిన మహానాడు 2026 వర్చువల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని నలుదిశల వెలుగెత్తి చాటిన మహనీయుడు అన్న ఎన్టీఆర్ ఒక్కరే అన్నారు పార్టీ పెట్టిన ఆధికొద్దీ కాలంలోనే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన మహనీయుడు అన్నారు పేద ప్రజల కోసం కిలో రెండు రూపాయలకే బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదవారి ఆకలి తీర్చారన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయి ఉంటారన్నారు అలాగే ఈ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దేందుకు అమరావతి రాజధానిగా అడుగులు ముందుకు వేస్తూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అలాగే మంత్రి నారా లోకేష్ సహకారంతో అమరావతి అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి అన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా క్వాంటం సిటీ డిజిటలేషన్ లాంటి ఎన్నో సంస్థలు ఈ రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయి అంటే అది అనుభవం వల్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే అన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలతో పాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తున్నారు. పార్టీ జెండా మోసే ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా టిడిపి ఉంటుందన్నారు కష్టకాలంలో పార్టీని నమ్ముకొని పార్టీ వెంటే ఉండి పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుని వారికి ఉన్నత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కలసి చేసుకునే పండుగే ఈ మహానాడు కార్యక్రమం అన్నారు తాను మొట్టమొదటిసారిగా టిడిపి లో చేరినప్పుడు అన్న నందమూరి తారక రామారావు మాట్లాడిన మాటలు ఇప్పటికీ గుర్తు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ పరిశీలకులు మొహమ్మద్ మోషన్ మండల టిడిపి కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు ఎంపీపీ కొక్కెర అంజమ్మ కొల్లి కృష్ణమూర్తి పుసులూరి రామయ్య శౌరి బాబు కోటేశ్వరరావు శ్రీనివాసరావు చల్లపల్లి నరసింహారావు పసుపులేటి పూర్ణయ్య సత్యనారాయణ రాజు శివపార్వతి సాంబశివరావు ముప్పన వెంకటేశ్వర్లు కుర్ర కోటయ్య తాళ్లూరి అమర్నాథ్ యారాసి నరేంద్ర అస్సాన్వలి ఆయా గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు అనంతరం ప్రత్యేక విందు కార్యక్రమం నిర్వహించారు







# మహానాడు.. తెలుగు ప్రజల భావోద్వేగం : ప్రత్తిపాటి

పార్టీలో మహిళల ప్రాతినిధ్యం పెంచాలన్న లోకేశ్ నిర్ణయంపై హర్షాతిరేకాలు.

స్త్రీల రాజకీయ ప్రాతినిధ్యంతో ప్రజలకు మరింత మేలు.

మహిళలు, యువత భాగస్వామ్యంతో పార్టీ ప్రస్థానం దేశానికే గర్వకారణంగా నిలవనుంది

మహానాడు డిజిటల్ అటెండెన్స్ లో జిల్లాలో చిలకలూరిపేటే టాప్ : బీ.టీ.నాయుడు.

ప్రత్తిపాటి నాయకత్వంలో పార్టీశ్రేణుల క్రమశిక్షణ, సమన్వయంతో మహానాడు విజయవంతం : నాయుడు.

హైబ్రిడ్ మోడ్ మహానాడులో పాల్గొన్న శాసనసభ్యులు ప్రత్తిపాటి, నరసరావుపేట పార్లమెంట్ కో ఆర్డినేటర్ బీ.టీ.నాయుడు.





బీ.టీ.నాయుడు

**చిలకలూరిపేట మే 27 (అఖండ భూమి న్యూస్ ):** మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం కాదని.. తెలుగుప్రజలు అనుభవించే గొప్ప భావోద్వేగమని, టీడీపీ పండగ నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాల మధ్య జరుగుతోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

మహానాడు నిర్వహణలో భాగంగా హైబ్రిడ్ మోడ్ లో చిలకలూరిపేట పట్టణ పరిధిలోని క్లస్టర్లలోని కార్యక్రమాలను నరసరావుపేట పార్లమెంట్ కో ఆర్డినేటర్ బీ.టీ.నాయుడు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి స్వయంగా పరిశీలించారు. 5 క్లస్టర్ల ఇన్ ఛార్జులు, పార్టీ శ్రేణులతో ఇరువురు నేతలు స్వయంగా మాట్లాడారు. తొలుత పలు క్లస్టర్లలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్తిపాటి పార్టీ సీనియర్ కార్యకర్తల్ని సన్మానించి, వారి ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం ఇరువురు విలేకరులతో మాట్లాడారు.

**జిల్లాలో తొలిస్థానం..రాష్ట్రంలో 12వ స్థానం :**

హైబ్రిడ్ మోడ్ మహానాడుపై చిలకలూరిపేట పార్టీ శ్రేణులు మంచి అవగాహన, ఆసక్తితో పనిచేశాయని, సీనియర్ నాయకులు ప్రత్తిపాటి నాయకత్వంలో క్రమశిక్షణ, పట్టుదలతో తొలిరోజు కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని నరసరావుపేట పార్లమెంట్ కో ఆర్డినేటర్ బీ.టీ.నాయుడు పేర్కొన్నారు. హైబ్రిడ్ మోడ్ మహానాడు డిజిటల్ అటెండెన్స్ లో చిలకలూరిపేట నియోజకవర్గం జిల్లాలో ప్రథమస్థానంలో నిలవగా, రాష్ట్రంలో 12వ స్థానంలో నిలిచినట్టు నాయుడు చెప్పారు.

**లోకేశ్ ప్రకటనపై మహిళల్లో హర్షాతిరేకాలు**

తాజా మహానాడు సాక్షిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారాలోకేశ్ చేసిన ప్రకటనపై యావత్ మహిళా లోకం నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవతున్నాయని ప్రత్తిపాటిచెప్పారు. స్వర్గీయ ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ప్రత్యేక విద్యావ్యవస్థలు ఏర్పాటుచేస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారీలోక ఆర్థిక శక్తి, వారి ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పాడన్నారు. అన్నిరంగాల్లో ముందున్న స్త్రీమూర్తులను రాజకీయాల్లోనూ ఉన్నతస్థానాల్లో నిలపడం ద్వారా ప్రజలకు మరింత మేలు చేయాలన్నయువనేత లోకేశ్ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. మహిళల మనోధైర్యం, ఓర్పు, నేర్పుతో పాటు, యువత శక్తి సామర్థ్యాలతో భవిష్యత్ లో పార్టీ ప్రస్థానం దేశానికే గర్వకారణంగా నిలవనుందన్నారు. ఈ మహానాడులో ప్రతి నియోజకవర్గం నుంచి 5 వేలు అంతకు మించి వర్చువల్ గా పాల్గొంటున్నారని, ఈ విధానంలో ఎక్కువమందిని టీడీపీ పండుగలో భాగస్వాముల్ని చేయడంలో పార్టీ అధినాయకత్వం విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వార్ ఆడక స్వాములు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి లు, తెలుగుదేశం పార్టీ వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల, వార్డు, గ్రామ, అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహానాడు వేడుకలు



**కాట్రేనికోన, మే 27 (అఖండ భూమి న్యూస్):** ముమ్మిడివరం నియోజకవర్గంపరిధిలో క్లస్టర్ 4 చెయ్యేరు, కందికుప్ప గ్రామాల్లోమహానాడు వేడుకలు బుధవారంఘనంగా నిర్వహించారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్చువల్ విధానంలో ఈ వేడుకలు జరిగాయి. మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమాలకుపెద్ద ఎత్తున హాజరయ్యారు. పేదవాడు రాజకీయంలోకి ప్రవేశించడానికి అవకాశం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని రాష్ట్ర మత్స్యశాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరావు అన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా టిడిపి నిలుస్తుందనిమండల టిడిపి అధ్యక్షుడు చెల్లి సురేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోవాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఆకాశంశ్రీనివాస్, త్స వట పల్లి శ్రీనివాస్, విత్తనాల బుజ్జి, గంగు మళ్ల భద్రరావు, గోకర కొండ సత్యనారాయణ మూర్తి, వనచర్ల నాగేశ్వరరావు, కాండ్రేకుల సత్య ప్రసాద్,మండల తెలుగు యువత అధ్యక్షుడు వంగదుర్గ బాబు, బందారు ఏసు,నల్లా రామకృష్ణ, మట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

ముస్లిం సోదరులకు జనసేన పార్టీ నాయకులు

పెంటేల బాలాజి బక్రీద్ శుభాకాంక్షలు




**చిలకలూరిపేట మే 27 (అఖండ భూమి న్యూస్):** దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే బక్రీద్ సందర్భంగా బాలాజి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ ద్వారా నేర్చుకోవచ్చని సూచించారు. తోటివారిపట్ల త్యాగం, కరుణ, సహనంగా ఉండాలన్న సందేశాన్ని ఇచ్చే బక్రీద్ పండగను ముస్లింలు ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. అన్ని గుణాల్లోనూ దానగుణమే ఉత్తమమైనదని, ఆకలి అనేది అందరికీ సమానమైంది కాబట్టి ధర్మం అంటే దానగుణం ముడిపడి ఉన్నదే మానవ ధర్మం అని,, మతం ఏదైనా మానవత్వం గొప్పదని బాలాజి అన్నారు. సకల మత విశ్వాసాలను సంప్రదాయాలను గౌరవిస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా కలిసిమెలిసి జీవించేలా గంగాజమున తహజీబ్ను కాపాడుకుంటూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను ప్రార్థించాలని కోరారు. బక్రీద్ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని, ఈ పండగ సమాజంలో మరింత సోదరభావాన్ని నింపాలని పెంటేల బాలాజి ఆకాంక్షించారు.

# పచ్చదనం పెంపు ప్రజల బాధ్యత : ప్రత్తిపాటి

ప్రతి ఇంటి ముందు చెట్లు పెంచితే వాతావరణం ప్రశాంతంగా, ఆహ్లాదంగా ఉంటుంది

ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా పట్టణంలో మొక్కలు నాటిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మే 27 (అఖండ భూమి న్యూస్):** పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగానే ప్రభుత్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని. దానిలో భాగంగానే ఈ నెల 23 నుంచి జూన్ 16 వరకు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' చేపట్టిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. బుధవారం ఆయన పట్టణంలో స్థానిక మున్సిపల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో పాల్గొన్నారు. మునిసిపాలిటీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఇంటి ముందు ఒక మొక్కనాటి, దాన్ని పెంచాలని పట్టణంలోని కుటుంబాలకు తెలియచేశామని, పచ్చదనం పెంచడాన్ని ప్రజలు తమ బాధ్యతగా నిర్వర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. పచ్చనిచెట్లు ఉంటే వాతావరణం ప్రశాంతంగా, ఆహ్లాదంగా ఉంటుందని, ఎండల ప్రభావం నుంచి ప్రజలకు ఉపశమనం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టీడీపీ నాయకులు తుబాటి శ్రీహరి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాములపాటి శివకుమారి, రాయని హరిత, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, టీడీపీ, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ప్రీమియర్ లీగ్ సీజన్ 3 విజయవంతంగా ముగిసింది








**శ్రీశైలం మే 27 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంలో8. టీములు పాల్గొన్న లీక్ లో ఫియర్లెస్ కోబ్రాట్స్ ఎస్ బి ఎం ఎస్ గ్రాండ్ ఫైనల్ కి చేరుకున్నాయి సీజన్ 3 విజేతగా ఫియర్లెస్ కోబ్రాస్ రన్నర్ ఆఫ్ గా ఎస్ బి ఎం ఎస్ నిలిచింది ఈ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్యఅతిథిగా అంతిరెడ్డి అరవింద రెడ్డి గారు మొదటి బహుమతి స్పాన్సర్ అలాగే రెండో బహుమతి స్పాన్సర్ బాలీశ్వరయ్య గారు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని విన్నర్ రన్నర్స్ కి ప్రోసిలు నగదు బహుమతి అందించారు అలాగే ఎంవిపి బెస్ట్ బ్యాట్స్మెన్ బెస్ట్ బౌలర్ స్పాన్సర్ కాసి రౌత్ అశోక్ కుమార్ జనసేన పాల్గొని విన్నర్ రన్నర్లకి బహుమతుల ప్రధానోత్సవం అందించారు అని ఆర్గనైజర్ బాబు రావు తెలిపారు

# బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాట్లు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు





**చిలకలూరిపేట మే 27 (అఖండ భూమి న్యూస్):** "బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లిం లు ప్రార్థనలు చేసుకునేందుకు ఈద్గాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలాగా చర్యలు తీసుకున్న మునిసిపల్ కమీషనర్ అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు, ఈ సందర్భంగా కమిషనర్ శ్రీ హరిబాబు మాట్లాడుతూ త్యాగ నిరతిక ప్రతికైన పవిత్రమైన బక్రీద్ పండుగను పురస్కరించుకుని, పట్టణంలోని ఈద్గా మైదానల వద్ద ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలు చేసుకునేందుకు మునిసిపల్ యంత్రాంగం శరవేగంగా ఏర్పాట్లు చేస్తోందనీ అన్నారు,. ఈద్గా పరిసర ప్రాంతాలన్నీ అత్యంత శుభ్రంగా ఉండేలా శానిటరీ ఇనస్పెక్టర్ లు, శానిటేషన్ మేస్త్రీలు మరియు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండి నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్నారు. బక్రీద్ ప్రార్థనలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఈద్గా ప్రాంగణమంతా చెత్తాచెదారం లేకుండా బ్లీచింగ్ మరియు శానిటేషన్ చర్యలను పూర్తి స్థాయిలో చేయడం జరిగిందని అన్నారు,

# బక్రీదు పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని. ఎస్సై పవన్ కుమార్



**మాచవరం మే 27 (అఖండ భూమి న్యూస్):** బక్రీదు పండుగను ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులు జరుపుకోవాలని మాచవరం ఎస్ఐ పవన్ కుమార్ అన్నారు బుధవారం మాచవరం మండలం తురకపాలెం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ పవన్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు గ్రామాల్లో గోవదలు,గోవులను తరలించటం నిషేధమని ఇందుకు అతిక్రమించి గోవధ చేసిన గోవులను తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని ఎస్సై పవన్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో తురకపాలెం గ్రామ ముస్లిం సంఘ పెద్దలు పాల్గొన్నారు

# నాతవరంలో ఘనంగా మహానాడు కార్యక్రమం నిర్వహించిన

టిడిపి మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల సింగంపల్లి ఫంక్షన్ హాల్ లో బుధవారం తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలసి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించి అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను మూడు సెక్టార్లలో ఎగరవేయడం జరిగింది అనంతరం మహానాడు ప్రతిష్ట గురించి పార్టీ నేటి వరకు చేసిన సేవలను తెలుగుదేశం పార్టీ మండల నాయకులు వివరించడం జరిగింది . అనంతరం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చింతకాయల రాజేష్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అందులో మనమందరం ఉండి ప్రజలకు సేవ చేయడానికి ఎంతటి మంచి అవకాశం కల్పించని మన పార్టీకి మనము రుణపడి ఉంటామని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతలు విజయ్ కుమార్ కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం సింగంపల్లి సన్యాసి దేవుడు మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుంద్రు మరిడియా కుంద్రపు అప్పలనాయుడు చెర్లోపాలెం మాజీ ప్రెసిడెంట్ బాబులు నాయుడు డియర్ వరం మాజీ సర్పంచ్ ఇనప సప్పల సత్యవతి మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇట్టం శెట్టి సీతారామమూర్తి వివిధ గ్రామాల టిడిపి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కోఆపరేటివ్ డైరెక్టర్లు నాయకులు, కార్యకర్తలు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా ఎన్టీఆర్ 103 జయంతి వేడుకలు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**మాచవరం మే 27 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారకరామారావు 13వ జయంతి వేడుకలు మాచవరం పిల్లుట్ల గ్రామాల్లో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నందమూరి ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధిగా ముందుకు తీసుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి క్లస్టర్ ఇంచార్జ్ మాజీ సర్పంచ్ యామని రామారావు టిడిపి కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు ఎంపీపీ ఓకే రా అంజమ్మ పలువురు ప్రజాప్రతినిధులు టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# తలుపులమ్మ ఆదాయం రూ 54.44 లక్షలు దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కింపు



**కాకినాడ జిల్లా తుని మే 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానం హుండీలో ఆదాయాన్ని దేవస్థానం ప్రాంగణంలో బుధవారం అధికారులు లెక్కించారు 58 రోజులకు గాను కరెన్సీ నోట్లు రూపాయలు 50,98,031, నాణ్యములు రూపిని 3,46, 308 వైరస్ మొత్తం రూపాయలు 54, 44,339 వచ్చినట్లు ఉప కమిషనరు ఆలయ కార్వనిర్వహణధికారి విశ్వనాధరాజు తెలిపారు కాకినాడ జిల్లా దేవదాయ శాఖ అధికారులు వెంకటేశ్వరరావు మురళి వీరభద్రరావు లెక్కింపును పరివేక్షించారు శ్రీవారి సేవకులు బ్యాంక్ సిబ్బంది నాయి బ్రాహ్మణులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## కృష్ణదేవిపేట, చీడిగుమ్మలలో ఘనంగా మహానాడు వేడుకలు

-పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకులు చిప్పల్ల శ్రీను, చింతకాయల రాజేష్


-ఐక్యంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ పిలుపు





**గొలుగొండ మే 27 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గొలుగొండ మండలం క్లస్టర్ 1, క్లస్టర్ 2 పరిధిలోని కృష్ణదేవిపేట, చీడిగుమ్మలలో బుధవారం మహానాడు కార్యక్రమాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని నర్సీపట్నం నియోజకవర్గ పరిశీలకులు చిప్పల్ల శ్రీను, నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు చింతకాయల రాజేష్‌తో కలిసి కృష్ణదేవిపేటలో జరుగుతున్న మహానాడు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణ, సభా వేదిక ఏర్పాట్లు, అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చే కార్యకర్తల సమన్వయం తదితర ముఖ్యమైన అంశాలపై వారు స్థానిక నాయకులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ప్రతిష్టాత్మకంగా భావించే మహానాడు కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చిటికెల తారక వేణుగోపాల్, అనకాపల్లి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, చోద్యం కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ చిటికెల సాంబమూర్తి, చీడిగుమ్మల కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ, చోద్యం మాజీ సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ (గోపి), జోగంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాజ్జితో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ ముఖ్య నేతలు, స్థానిక కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాజీ సీఎంను కలిసిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే.కంగాటి శ్రీదేవి



**పత్తికొండ మే 27 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి.తాడేపల్లి లో ని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన విస్తృత స్థాయి సమా వేశానికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే.కం గాటి శ్రీదేవి బుధవారం హాజరయ్యారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పత్తికొండ నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,పార్టీ బలోపేతం, గ్రామస్థాయి కార్యకర్తల సమన్వయం, మరియు రానున్న కార్యక్రమాలపై చ ర్చించారు.ఈ సమావేశానికి పార్టీ రీజినల్ కో--ఆర్డినేటర్లు,జిల్లా అధ్యక్షులు, ఎంపీలు,పార్లమెంట్ కో--ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,అసెంబ్లీ కో--ఆ ర్డినేటర్లు పాల్గొన్నారని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.

## కొత్తమల్లంపేట స్మశాన వాటికలో చేతి పంపు తవ్వకం ప్రారంభం

-సత్తిబాబు, శివరమేష్ ప్రత్యేక చొరవ

-ఎంపీపీ నిధులతో తీరిన నీటి కొరత.. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర





**గొలుగొండ మే 27 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కొత్తమల్లంపేట గ్రామ ఎస్సీ కాలనీలోని స్మశాన వాటికలో నీటి కొరత తీవ్రంగా ఉండటంతో, స్థానికుల ఇబ్బందులను గుర్తించిన ఎంపీపీ గజ్జలపు మాణికుమారి తన నిధుల నుంచి ఒక చేతి పంపును మంజూరు చేశారు. బుధవారం ఈ చేతి పంపు తవ్వకం పనులకు గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న ఈ సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ఎస్సీ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పంపు తవ్వకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో చోద్యం కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు బొడ్డు ఎర్రినాయుడు, చిటికెల శివరమేష్‌లతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు సింగంపల్లి సత్యనారాయణ కూడా పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా నాయకులంతా కలిసికట్టుగా ఈ అభివృద్ధి పనిని ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు దొండా సింహాచలం, మోర్త జానికిరావు మాట్లాడుతూ.. స్మశాన వాటికలో బోరు లేకపోవడం వల్ల అంత్యక్రియల సమయంలో నీటి కోసం ఎన్నో ఏళ్లుగా నరకం చూశామని, ఇప్పటికైనా తమ కల నిజమైనందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కేశనకుర్తి లోవరాజు, సింగంపల్లి సత్తిబాబు(బాస్), బోదారపు కన్నబాబు, జైభీమ్ సేన సెక్రటరీ వేంపాటి రమేష్, దొండ రమేష్, కోరుబిల్లి నానీబాబు, కోరుబిల్లి వరహాలు, నత్తల అప్పారావు, పురగల వేణు, జానికిరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మండలం లో మహానాడు పండుగగా నిర్వహించుకున్న కార్యకర్తలు మహిళలు





**శ్రీశైలం మే 27 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల అనుసారం సున్నిపెంటలోమహానాడు వేడుకలు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి రాష్ట్ర జిజిసి డైరెక్టర్ యం జి ఉ ల నాయక్ హాజరయ్యారు మండలం ఇన్చార్జ్ వై యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా వెస్టన్ కాలనీ సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ అంబేద్కర్ సెంటర్ అక్రమ సెంటర్ బండ్ల బజార్ ఈ ఏరియా ల మీదుగా ర్యాలీ నిర్వహించి అనంతరం కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి తిలకించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉండవల్లి శ్రీనివాసరెడ్డి శ్రీశైలం మండల కార్యదర్శి నాగేళ్ల సురేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు సుభాని క్లస్టర్ ఇన్చార్జిలు ఉమామహేశ్వరరావు ముస్లిం మైనార్టీ నాయకులు జావిద్ టిడిపి సీనియర్ నాయకులు జింక గుండయ్య ప్రవీణ్ తేజ టిడిపి కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ఎల్ఈడి స్క్రీన్ పైరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ శాఖ మంత్రులు మాట్లాడేదాన్ని మహానాడు తిలకించారు


## శ్రీ భ్రమరాంబ దేవికి బంగారు హారం సమర్పణ



**శ్రీశైలం మే 27 (అఖండ భూమి న్యూస్):** పెళ్ళకూరు దామోదర్‌రెడ్డి, నెల్లూరు వారు కుటుంబ సభ్యులతో కలిసి బంగారు లక్ష్మీకాసుల హారాన్ని దేవస్థానమునకు సమర్పించారు. ఈ హారం బరువు 22 గ్రాములు. అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచనమండపంలో దాతలు ఈ బంగారు హారాన్ని అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్‌స్పెక్టర్ కె. మల్లికార్జున, గుమాస్తా శ్రీమతి సావిత్రిలకు అందజేశారు.అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో పాటు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేయడం జరిగింది.

# గోదావరి నదిని కలుషితం చేస్తున్న పేపర్ మిల్లు పై ప్రభుత్వం శాశ్వత చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు లేఖ



**రాజమహేంద్రవరం, మే 27 (అఖండ భూమి న్యూస్):** లక్షలాదిమంది నగర ప్రజల ప్రాణాలకు ప్రమాదపరితంగా, రోగాల బారిన పడేటట్లు గోదావరి నదిలో కలుషిత వ్యర్థ జలాలు వదులుతున్న ఆంధ్ర పేపర్ మిల్లు యాజమాన్యంపై శాశ్వత చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు లేఖ రాసినట్లు తెలిపారు. దశాబ్దాలు పాటు ప్రభుత్వాలు మారినా, పాలకవర్గాలు మారిన ఎవరూ చేయని సాహసాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ మిల్లు కు చెందిన నది మధ్యలో వెంకటనగరం లంకల మడుల వద్దకు వెళ్ళి కలుషిత జనాలను పరిశీలించడం నగర ప్రజల తరపున అభినందనీ యమన్నారు. గతంలో ఇదే ప్రయత్నం చేసిన ఇద్దరు నాయకులను మిల్లు యాజమాన్యం బంధించిన సంగతిని గుర్తు చేశారు. బుధవారం ఆయన కొంతమంది ఎంపిక చేసిన మీడియాతో మాట్లాడుతూ, మిల్లు యాజమాన్యం కలుషిత జలాలను నదిలో వదిలేందుకు 1969 లో 10 సంవత్సరాల పాటు గోదావరి లంకలను లీజు కు తీసుకుని దపదపాలుగా 1992 వరకు పొడిగించుకుంటూ వచ్చిందన్నారు. ఆ తర్వాత నుంచి పొడిగించుకోకుండానే యాజమాన్యం కలుషిత వ్యర్థ జలాలను గోదావరిలోకి వదిలేస్తుందని, నగరం, పరిసర ప్రాంతాల ప్రజలకు క్యాన్సర్లు, కిడ్నీలు, విరోచనాలు, కంటి, చర్మపు వ్యాధులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేపర్ మిల్లు గోదావరి లో వదిలి వేస్తున్న వ్యర్థ జలాల పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు టి కే 45 రోజులు పాటు పోరాటం చేసి నగర ప్రజలను ఆలోచింప చేశారన్నారు. స్వతంత్ర జనతా పార్టీ నాయకులు బర్రె ఆనంద్ కుమార్ కూడా ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారన్నారు.2014 సంవత్సరంలో ఆప్పటి ప్రభుత్వం సూచనలు చేసిందని, నేటికీ ఆ సూచనలు పాటించిన దాఖలాలు లేవన్నారు. జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా మిల్లు యాజమాన్యం వదులుతున్న కలుషిత జలాల పై పట్టించుకోలేదని విమర్శించారు. కొన్ని దశాబ్దాల పాటుగా గుట్టు గా జరుగుతున్న మిల్లు చర్యలను ప్రపంచానికి బట్టబయలు చేశారని , ప్రజలు చైతన్యవంతులు కావాల్సి ఉందన్నారు. పేపర్ మిల్లు కలుషిత జలాలతోపాటు, నగరంలోని మలమూత్రాలు, స్మశాన , ప్లాస్టిక్ వ్యర్థాలు నదిలో కలుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాల పాటు విధి నిర్వహణలో నిర్లక్ష్యం గా వ్యవహరించిన నియంత్రణ మండలి అధికారులను సస్పెండ్ చేయాల్సిందని అభిప్రాయ పడ్డారు. మిల్లు పై చర్య తీసుకుంటే 5000 మంది కార్మికులకు నష్టం జరుగుతుందని ప్రభుత్వం భావిస్తే, ఐదు లక్షల నగర ప్రజల ఆరోగ్యాలు, ప్రాణాలు పన్నంగా పెట్టాల్సి ఉంటుందన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి వ్యక్తి కి ఆరోగ్యకరంగా జీవించే హక్కు ను కాపాడే విధంగా ప్రభుత్వశీ శాశ్వత చర్యలు తీసుకోవాలని కొండ బాబు విజ్ఞప్తి చేశారు. పేపర్ మిల్లు కలుషిత వ్యర్థాలకు వ్యతిరేకంగా నగర ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా తాను లక్ష కరపత్రాలతో ప్రచారం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# చెంచుగిరిజనులకు ఉచిత స్పర్శదర్శనం





**శ్రీశైలం మే 27 (అఖండ భూమి న్యూస్):** ప్రతీ నెలలోనూ ఒకరోజున చెంచుగిరిజనులకు ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించడం జరిగింది. గత డిసెంబరు నెలలో (30.12.2025) ముక్కోటి ఏకాదశి రోజున ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. ప్రతీ నెలలో కూడా చివరి బుధవారం రోజున చెంచు గిరిజన భక్తులకు ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఈ రోజు (27.05.2026) చెంచు భక్తులకు శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం ఉచితంగా దర్శించుకున్నారు.పత్రికా ప్రకటన కార్యనిర్వహణాధికారివారి కార్యాలయంశ్రీశైల దేవస్థానం, శ్రీశైలంతేది: 27.05.2026 చెంచుగిరిజనులకు ఉచిత స్పర్శదర్శనం ప్రతీ నెలలోనూ ఒకరోజున చెంచుగిరిజనులకు ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించడం జరిగింది. గత డిసెంబరు నెలలో (30.12.2025) ముక్కోటి ఏకాదశి రోజున ఈ కార్యక్రమం ప్రారంభించబడింది.ప్రతీ నెలలో కూడా చివరి బుధవారం రోజున చెంచు గిరిజన భక్తులకు ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా ఈ రోజు (27.05.2026) చెంచు భక్తులకు శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం ఉచితంగా దర్శించుకున్నారు.చెంచు గిరిజనులు ఈ రోజు స్వామివార్ల స్పర్శదర్శనం, అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.స్థానిక చెంచుగూడెములతో పాటు పల్నాడు జిల్లా, మార్కాపురం జిల్లాల నుంచి కూడా చెంచు భక్తులు ఈ రోజు స్పర్శదర్శనాన్ని చేసుకోవడం జరిగింది.దర్శనానంతరం చెంచు భక్తులందరికీ దేవస్థాన అన్నపూర్ణా ప్రసాదవితరణ భవనంలో అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ రోజు ఉదయం చెంచుగిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిద్యాలతో, చెంచు నృత్యాలతో దర్శనానికి విచ్చేశారు. ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద సిబ్బంది ఆహ్వానం పలికారు.శ్రీస్వామివారి ఉచిత స్పర్శదర్శనానికి చెంచుగిరిజన భక్తులను ఎంపిక చేయడంలో స్థానిక ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి వారి సహకారాన్ని తీసుకోవడం జరిగింది.( కార్యనిర్వహణాధికారి ఉత్తర్వుల మేరకు)శ్రీశైలదేవస్థానం వారి ద్వారా జారీ చెంచు గిరిజనులు ఈ రోజు స్వామివార్ల స్పర్శదర్శనం, అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. స్థానిక చెంచుగూడెములతో పాటు పల్నాడు జిల్లా, మార్కాపురం జిల్లాల నుంచి కూడా చెంచు భక్తులు ఈ రోజు స్పర్శదర్శనాన్ని చేసుకోవడం జరిగింది. దర్శనానంతరం చెంచు భక్తులందరికీ దేవస్థాన అన్నపూర్ణా ప్రసాదవితరణ భవనంలో అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ రోజు ఉదయం చెంచుగిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిద్యాలతో, చెంచు నృత్యాలతో దర్శనానికి విచ్చేశారు. ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద సిబ్బంది ఆహ్వానం పలికారు. శ్రీస్వామివారి ఉచిత స్పర్శదర్శనానికి చెంచుగిరిజన భక్తులను ఎంపిక చేయడంలో స్థానిక ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి వారి సహకారాన్ని తీసుకోవడం జరిగింది.

# ఉపాధి కూలీల కడుపు మంట.. గొలుగొండలో చెలరేగిన నిరసన జ్వాలలు!

-ఆరు రోజులు కష్టపడితే ఐదు రోజుల జీతమా?

అధికారుల 'ఆన్‌లైన్' మాయాజాలంపై కూలీల ఆగ్రహం

-ఎండ తీవ్రతకు మలమల.. కనీస సౌకర్యాల్లేక విలవిల..

ఫీల్డ్‌కు రాకుండానే కోతలు విధిస్తున్న వైనం!





**గొలుగొండ మే 27 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం పాకలపాడు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు రోడ్డెక్కారు. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కూలీల శ్రమను అధికారులు నిలువునా దోచుకుంటున్నారంటూ వారు తీవ్ర ఆందోళనకు దిగారు. వలసలు ఆపడమే ధ్యేయంగా నాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నేడు కొందరు అధికారులు తమ నిర్లక్ష్యంతో పూర్తిగా నీరుగారుస్తున్నారు. ఆరు రోజుల పాటు చెమటోడ్చి పనిచేసినా, కేవలం ఐదు రోజులకే ఆన్‌లైన్‌లో హాజరు నమోదు చేస్తూ కూలీల పొట్ట కొడుతున్నారని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం ప్రతి కూలీకి రోజుకు 307 రూపాయల వేతనం అందాల్సి ఉండగా.. క్షేత్రస్థాయిలో అందులో సగం కూడా చేతికందడం లేదు. కేవలం 150 నుండి 180 రూపాయలు మాత్రమే బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుండటంతో కూలీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్ నమోదు అస్తవ్యస్తంగా మారడం, సాంకేతిక సమస్యల పేరుతో కాలయాపన చేస్తుండటంతో మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఇదే దుస్థితి దాపురించిందని ప్రజలు మండిపడుతున్నారు.

### ఏసీ రూముల్లో కూర్చుని అంచనాలా?

మరోవైపు మండుటెండల్లో మలమలలాడుతూ పనులు చేస్తున్న కూలీలకు కనీసం తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలోనూ అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు క్షేత్రస్థాయికి రాకుండానే, ఏసీ గదుల్లో కూర్చుని పనులను అంచనా వేస్తున్నారని కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము కష్టపడి చేసిన పనులను ప్రత్యక్షంగా పరిశీలించకుండా.. ఏదో ఒక సాకు చూపిస్తూ వేతనాల్లో భారీగా కోతలు విధిస్తున్నారని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పాకలపాడు గ్రామంలోని వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, చేసిన పనికి పూర్తి వేతనం చెల్లించి తమకు న్యాయం చేయాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# 28న జరిగే రైతు సంఘం మండల మ హాసభలను జయప్రదం చేయండి

రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్.



**పత్తికొండ మే 27 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 28 న జరగబోయే రైతు సం ఘం మండల మహాసభలను జయప్ర దం చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ అన్నారు బుధ వారం స్థానిక పత్తికొండ పట్టణంలో కా మ్రేడ్ ఈశ్వర్ రెడ్డి భవనం నందు రైతు సంఘం సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రైతు సంఘం మండల అధ్యక్షులు పుచ్చకాయల మాడ రాము డు అద్యక్షుతన నిర్వహించిన ఈ సమా వేశానికి రైతు సంఘం మండల కార్యద ర్శి సిద్దయ్య గౌడ్ హజరై మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్క రించాల ని,అధిక ఎరువుల మందుల ధరలను నియంత్రించాలని,కల్తీ పత్తి విత్తనాలను అరికట్టాలని అదేవిధంగా రైతు పంటల ను నాశనం చేసే జింకల భారీ నుండి రై తు పంటలను సంరక్షించాలని వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని వా రు తెలిపారు అదే విధంగా పత్తికొండలో టమాటా జ్యూస్ ఫ్యాక్టరీ పనులను వేగ వంతం చేసి రైతులకు అందుబాటులో తీసుకు రావాలి అని మరియు పందికో న రిజర్వాయర్ కుడి ఎడమ పిల్ల కాలు వల నిర్మాణ పనులను పూర్తి చేయాల ని హోసూరు గ్రామంలో స్ర్కూ కేజీ తూ ము ఏర్పాటు చేయాలని మండలంలో ఉన్న ప్రతి రైతు పంటకు పిల్ల కాలువల ద్వారా సాగునీరు అందించాలని పలు డిమాండ్లతో ఈ నెల 28 న సిపిఎం పార్టీ కార్యాలయం నందు రైతుసంఘం మం డల మహాసభలు జరుగుచున్నవి కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ప్ర ధాన కార్యదర్శి జి.రామకృష్ణ మరియు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొంటా రని మరియు రైతాంగ సమస్యలపై భ విష్యత్తు కార్యాచరణ ఉంటుందని కా వున రైతు సంఘం నిర్వహించే మండల మహాసభలు జయప్రదం చేయాలని ప లు గ్రామాల రైతులని పిలుపునిచ్చి కోర డం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దహుల్తి రాము డు,హోసూర్ మధు,మారెళ్ళ రంగస్వా మి, పుచ్చికాలమాడ కాసిం,రాముడు పాల్గొనడం జరిగినది.

# రెండు రోజులుగా ఉపముఖ్యమంత్రి పవన్ పుష్కరాల నిర్వహణ పై ప్రశంసలు తో అభినందిస్తున్నాను



**రాజమహేంద్రవరం; మే 27 (అఖండ భూమి న్యూస్):** అధికారులకు అవగాహన ఉంటుంది, దానికి తగినట్టుగా 6 పార్లిమెంట్ నియోజకవర్గాలలో 8000 కోట్లు బడ్జెట్ తయారు చెయ్యడం జరిగింది. పుష్కరాల సమయంలో కొత్త రహదారులు ఏర్పడుతుంటాయి. ఈ పుష్కరాల్లో ఎటువంటి రోడ్స్ ఏర్పాటుచేయగలము అని గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతీ సమీక్షకు వెళ్ళి ఒక టీ , తాగి బిస్కట్ తిని వచ్చేస్తున్నాము, 7 నెలలు నుండి పనులు ముందుకు సాగటం లేదు. మా పనితీరు అద్భుతంగా ఉందన్న ముఖ్యమంత్రికి సూచనలు చేసాను కేంద్రప్రభుత్వ నిధులు రాష్ట్రంలో ఏ విధంగా ఉపయోగించుకోవాలని చంద్రబాబు కి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చాను. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నీ కలిసి శాస్కి పథకం కింద 2000 కోట్లతో రోడ్లు నిర్మాణం. పూర్ణోదయ పథకం కింద రాయలసీమ, ఉత్తరాంధ్ర కి రహదారులు నిర్మాణం. ఎనార్జియస్, టిడిడి నిధులు తీసుకుందాం అని ముఖ్యమంత్రి కి విన్నవించాను ఎండోమెంట్ మినిస్టర్ 50, ఎలక్ట్రికల్ మినిస్టర్ 50 , కేంద్రప్రభుత్వం నుండి 90 కోట్లు ఇచ్చారు. పేపర్ మిల్ కల్తీ పైన కాకుండా త్రాగే నీరు సైతం కొద్ది శాతం మాత్రమే వాడుకుని మిగతావి వదిలేస్తున్నారు 1600 కోట్లు డీపీఆర్ తయారుచేసి కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తే 400 కోట్లకి 100 కోట్లు మంజూరు చేశారు. పవన్ కళ్యాణ్ ఆవేదన కి ఇవన్నీ పరిష్కార మార్గాలు 300 కోట్లతో ఛానెల్ నిర్మించాలి పుష్కరాల లోపు చేస్తే కాలుష్యం బారినపడకుండా ఉండగలం. పేపర్ మిల్ ద్వారా పొల్యూషన్ అధికస్తాయిలో ఉంది, దానికి కాలుష్యం వేంకటనగరంలో పూడ్చి మిగతావి గోదావరి జలాల్లో వదిలేస్తున్నారు. ఎవరో ఒకరు వస్తేనే మార్పు రాదు. మంత్రి దుర్గేశ్ ఆ నియోజకవర్గంలో సగం మంత్రి. పేపర్ మిల్ వైఖరి ఎలా ఉందంటే లాక్ ఔట్ పెట్టే స్థాయికి వెళ్ళిపోయారు. ప్రధాని మోదీ 12 వ సంవత్సరం పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఒక కమిటీ వేశారు. ఒక కొత్త శకం ప్రారంభం అయ్యింది. అమరావతి రాజధానికి 5000 కోట్లు మంజూరు చేసింది పోలవరానికి అడ్వాన్స్ ధనం ఇస్తున్నాం. వైయస్ఆర్ సిపి షుగర్, పాల ఫ్యాక్టరీలు అమ్మేసి స్టీల్ ప్లాంట్ అమ్మేస్తునారు అని బీజేపీ పై నిందలు వేస్తున్నారు. ప్రధాని మోదీ, చంద్ర బాబు, పవన్ కి రాష్ట్రంలో మంచి ఆదరణ ఉంది. 40 శాతం ఆక్వా రాష్ట్రంలో ఉంది. 5 లక్షల రైతులు ఆక్వా రంగంలో ఉన్నారు. 4 కంపెనీల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఆక్వా రైతులను ఆదుకోవాలి. గిట్టుబాటు ధర కోసం రైతులు ఉద్యమాలు చేస్తున్నారు. పుష్కరాలకు నిధులు త్వరగతిన మంజూరు చేస్తే, పనులు త్వరగతిన పూర్తిచేస్తాము. ప్రొఫెసర్ నాగేశ్వరావు మేధావి కాదు కరుడుగట్టిన నక్సలైట్ , ఒక త్రివవాది.కమ్యునిజం అంత సర్వ నాశనం అయింది. మా పై వ్యతిరేకి అందుకే అలా వ్యాఖ్యలు చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వరావు ఎవరు యాంకర్ గా మారి మాట్లాడటానికి, కమ్యునిజం సరుకు అంతా అయిపోయింది. ప్రధానిగా మోదీ, వాజపేయి నీ చెయ్యడానికి మేము లేము, ఏమి చేసినా దేశం కోసమే. అన్ని దేశాలు పెట్రోల్ , డీజిల్ పెంచాయి బీజేపీ కేవలం 3 శాతం మాత్రమే చమురు ధరలు పెంచింది. జగన్ అధికారంలోకి వచ్చేసి బూమ్ బూమ్ అమ్మేస్తారు, ఎవ్వరిని మేము వెన్ను పోటు పొడిచాము. ప్రజలు జగన్ ను వెన్నుపోటు పొడిచి 11 సీట్లు కట్టబెట్టారు. ఇసుకను తక్కువ ధరకు మాత్రమే విక్రయిస్తున్నాము

అఖండ భూమి

గురువారం 28- 05 - 2026

# పత్తికొండ నియోజకవర్గంలో పసుపు పండుగ

మొదటి రోజు మహానాడు పండుగ వా తావరణంలా ఘనంగా జరిగింది.

మహానాడు వర్చువల్ కార్యక్రమంలో ఏమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్.









**పత్తికొండ మే 27 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ మహానాడు కార్యక్రమం అ త్యంత ఉత్సాహభరితంగా పసుపు పం డుగ వాతావరణంలోబుధవారం ఘనం గా కొనసాగుతోంది,పత్తికొండ మండలం క్లస్టర్-1రమ్య రిసార్ట్ నందు నిర్వహించి న మహానాడు వర్చువల్ కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక,తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు మహనీయు డు ఎన్టీఆర్ రామారావు చిత్రపటా నికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు.అనంతరం పార్టీ నాయ కులు,కార్యకర్తలతో కలిసి మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంగా వీక్షిం చారు అలాగే పత్తికొండ నియోజకవర్గం లోని పత్తికొండ,మద్దికెర,తుగ్గలి,కృష్ణగి రి,వెల్దుర్తి మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన10 క్లస్టర్లలో పార్టీ నాయకులు, క్ల స్టర్ ఇంచార్జీలు,యూనిట్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు అభిమా నులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి క్లస్టర్ కేంద్రంలో కార్యకర్తలకు భోజన స దుపాయాలు,త్రాగునీటి ఏర్పాట్లు చేసి మహానాడు కార్యక్రమాన్ని పండుగ వా తావరణంలో నిర్వహించారు.అలాగే "మై టీడీపీ" యాప్ ద్వారా నియోజకవ ర్గం వ్యాప్తంగా4007కార్యకర్తలు,నాయ కులు స్కాన్ చేసుకొని ఈ మహానాడు లో పాల్గొన్నారు.కర్నూలుపార్లమెంట్ ప రిధిలోనే పత్తికొండ నియోజకవర్గం రెం డవ స్థానంలో నిలవడం పార్టీ శ్రేణుల కృ షికి నిదర్శనమని అయన కొనియాడా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే.కేఈ.శ్యా మ్ కుమార్ మాట్లాడుతూ"తెలుగుదేశం పార్టీ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు,ప్రజల ఆశయాల కోసం,పేదల అ భ్యున్నతి కోసం,తెలుగువారి ఆత్మగౌర వం కోసం స్థాపించబడిన మహోన్నత ఉ ద్యమం.అలాంటి పార్టీ మహానాడు కా ర్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు ప్రతి కార్యకర్త తమ సొం త కార్యక్రమంలా భావించి విజయవం తం చేయడం చాలా ఆనందంగా ఉంది. మహానాడు ద్వారా పార్టీ భవిష్యత్ కా ర్యాచరణ,ప్రజలకు అందించాల్సిన సం క్షేమం,రాష్ట్ర అభివృద్ధి దిశగా తీసుకోవా ల్సిన నిర్ణయాలు చర్చించబడతాయి.సీ ఎం.నారా చంద్రబాబునాయుడు నాయ కత్వంలో అలాగే యువనేత నారాలోకే ష్ బాబు నాయకత్వంలో కూటమి ప్రభు త్వం రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి బాటలో నడిపిస్తోంది.ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా పారదర్శక పాలన అందిస్తూ సంక్షేమం మరియు అభివృద్ధిని సమా నంగా ముందుకు తీసుకెళ్తోంది.పత్తికొం డ నియోజకవర్గ కార్యకర్తలు చూపిస్తు న్నఐక్యత,క్రమశిక్షణ,పార్టీ పట్ల నిబద్ధత రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోంది.రేపు జరగబోయే మహానాడు కార్యక్రమంలో కూడా ప్రతి నాయకుడు,కార్యకర్త పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలి అనిఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీ డీపీ అబ్జర్వర్ పోలన్న,ముఖ్య నాయకు లు,ప్రజాప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు.

# ఆంధ్రప్రదేశ్ లో సరికొత్త హరిత సమరానికి శ్రీకారం

జీవ వైవిధ్యం, పర్యావరణ స్థిరత్వమే లక్ష్యం

మహా యజ్ఞంలా విత్తన బంతుల తయారీ పంపిణీ

2.5 కోట్ల విత్తన బంతుల పంపిణీకి సన్నాహాలు

కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు

విత్తన బంతుల తయారీపై అన్నవరంలో శిక్షణ






**అన్నవరం మే 27 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని, ఆరోగ్య కరమైన వాతావరణాన్ని పెంపొందించడమే లక్ష్యంగా సరికొత్త హరిత సమరానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని, పర్యావరణ సమతుల్యతను అందించడం కోసం ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రాష్ట్ర అటవీ శాఖ 2.5 కోట్ల విత్తన బంతుల (సీడ్ బాల్స్) పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం - కాకినాడ డివిజన్ అటవీశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం అటవీశాఖ రేంజ్ పరిధిలోని శంఖవరం మండలం అటవీ శాఖ సెక్షన్ పరిధి అన్నవరంలోని అటవీశాఖ శిబిరం కార్యాలయం ఆవరణలో విత్తన బంతుల (సీడ్ బాల్స్) తయారి విధానంపై శిక్షణా కారక్రమాన్ని బుధవారం నిర్వహించారు. శంఖవరం అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ గంటిమళ్ళ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లా అటవీశాఖధికారి రామచంద్రరావు ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించే, ఎటువంటి శ్రద్ధ లేకుండానే వర్షాకాలంలో అటవీ ప్రాంతాలు, ఖాళీ స్థలాల్లో మొక్కలుగా పెరగడానికి ఉద్దేశించిన విత్తన బంతుల తయారీలో అటవీశాఖ సిబ్బంది, వన సంరక్షణ సిబ్బంది, గ్రీన్ కల్టివేషన్ ఎన్జీవో సంస్థ బృంద సభ్యులు మొత్తం సుమారు 80 మంది వరకూ శిక్షణ ఇచ్చారు. పాల, ఎర్రచందనం, గానుగ, రేల, గుమ్మడి,టేకు తదితర రకాల విత్తనాలను, సారవంతమైన, మృదువైన మట్టిని ఉపయోగించి సుమారు 1000 విత్తన బంతులను తయారు చేయించారు. ఈ సందర్భంగా శిక్షణార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథిగా డి.ఎఫ్.ఓ. మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ఈ హరిత సమరంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విత్తన బంతుల తయారీ కార్యక్రమాలు జరుగు తున్నాయి అన్నారు. దీనిని ఒక ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రజా ప్రతినిధులు, పొదుపు సంఘాల మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, పాఠశాల, కళాశాల విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ వాలంటీర్లతోపాటు రాష్ట్ర ప్రజలను, అన్ని వర్గాల ప్రతినిధులను ఇందులో భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. వర్షాకాలాన్ని పూర్తిగా వినియోగించుకుంటూ జులై, ఆగస్టు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఈ విత్తన బంతులను విస్తారంగా చల్లడానికి అటవీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసిందని ఆయన వెల్లడించారు. ఇందుకోసం మూడు రకాల ప్రత్యేక పద్ధతులను ఉపయోగిస్తాం అన్నారు. నేరుగా చల్లడం, అత్యాధునిక డ్రోన్ల సాంకేతికత ఉపయోగించడం, చేతులతోనూ నాటుతా మన్నారు. అడవుల్లో జీవవైవిధ్యాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిణామాన్ని మెరుగు పరచడం, పర్యావరణ స్థిరత్వాన్ని కాపాడ్డం, పచ్చదనాన్ని పెంచడం, వాతావరణ మార్పులను సమర్థవంతంగా తట్టుకునే విధంగా స్వచ్ఛమైన, పచ్చని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడం కోసం ఈ హరిత ఉద్యమం ప్రధాన లక్ష్యని ఆయన వివరించారు. ఈ అంశాలపై శిక్షణార్థులకు, అటవీ శాఖ అధికారులకు, సిబ్బందికీ కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్.ఓ. కె.రామదుర్గా ప్రసాద్, డిప్యూటీ ఆర్.ఓ. జాన్సన్, ఎఫ్.ఎస్.ఓలు. జి.నాగేశ్వర్రావు, పి.శ్యామ్ కుమార్, ఎఫ్.బిఓలు. పి.లావణ్య, పి.వెంకటరమణ, కె.భీమశంకరం, డి.శ్రీవిద్య, కె.మీనాక్షి, కాకినాడ జిల్లా ఎఫ్.బి.ఓలు, ఎబిఓలు, గ్రీన్ కల్టివేషన్ ఎన్జీవో సంస్థ ప్రతినిధులు రాజేశ్వరి, కృష్ణ కుమారి పాల్గొన్నారు.

# మహానాడు పార్టీ వార్షిక సమావేశమే కాదు

రాష్ట్ర భవిష్యత్తుకు దిశా నిర్దేశం

రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్





**శంఖవరం, మే 27 (అఖండ భూమి న్యూస్)** తెలుగుదేశం పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమైన మహానాడు వేడుకలు ఈసారి వినూత్నంగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తూ టిడిపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. శంఖవరం మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు అన్నవరం గ్రామంలోని కేకే రెసిడెన్సీలో బుధవారం ఘనంగా డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభా ప్రాంగణం మొత్తం పసుపు జెండాలతో కళకళలాడగా, కార్యకర్తల నినాదాలతో ప్రాంతం మార్మోగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మండల నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు ర్పించారు. అనంతరం డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని ప్రారంభించి నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్ మాట్లాడుతూ మహానాడు కేవలం పార్టీ వార్షిక సమావేశం మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక వేదిక అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మహిళా సాధికారత లక్ష్యాలతో తెలుగుదేశం పార్టీ నిరంతరం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈసారి "స్త్రీ శక్తి" నినాదంతో మహానాడు నిర్వహించడం ప్రతి తెలుగు మహిళ గర్వపడే విషయం అన్నారు. అలాగే ఇంధన పొదుపు, సాంకేతిక వినియోగం దృష్ట్యా ఈ ఏడాది మహానాడును డిజిటల్ రూపంలో నిర్వహించడం అభినంద నీయమని చెప్పారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మహానాడు వేదికగా ముఖ్యమంత్రి ఎన్ . చంద్రబాబు నాయుడు ప్రజలకు వివరిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధే టిడిపి లక్ష్యమని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, ఈగల దేవుళ్ళు, బద్ది రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళలకు రాజకీయ, సామాజిక ప్రాధాన్యత కల్పిస్తూ సాధికారతకు అండగా నిలుస్తోందని అన్నారు. మహానాడు తీర్మానాలు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అద్దం పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కీర్తి సుభాష్, ఓలేటి లక్ష్మీనారాయణ, ఈగల త్రిమూర్తులు, బద్ది రవణ, రామకృష్ణ, బచ్చల గంగ, రాజాల చిట్టీబాబు, పాకల ప్రసాద్, ప్రగడ మహేష్, సాధనాల లక్ష్మీబాబు, కేలంగి జనార్దన్, కె శ్రీను, బుర్రా వాసు, వరప్రసాద్, రౌతు శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహానాడు వేడుకలను విజయవంతం చేశారు.

## నవనాథపురం కార్యవర్గానికి సన్మానం



-సన్మానించిన అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 27 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నవనాథపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లో గల అయ్యప్ప ఫౌండేషన్ కార్యాలయంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుంకరి గంగా మోహన్, గౌరవ అధ్యక్షులు సాత్ పుతే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్, కార్యదర్శి మ్యాకల దినేష్, కోశాధికారి తొగర్ల రాజేందర్, సలహాదారులు బారడ్ గణేష్, సభ్యులు గట్ల వినోద్, గోజూరు మహిపాల్ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ నవనాథపురం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం క్లబ్ లోని జర్నలిస్టుల కోసం పనిచేయాలని కోరారు. జర్నలిస్టులు వాస్తవాలను ప్రతిబింబించేలా సమస్యలను వెలుగులోకి తేవాలన్నారు. దీనివల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తమ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలకు చేయూతనివ్వాలని కోరారు. నవనాథపురం ప్రెస్ క్లబ్ కు తన సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. రాబోయే రోజులలో అయ్యప్ప ఫౌండేషన్ ద్వారా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చేపూర్ గణేష్, సభ్యులు అలిశెట్టి నరేష్, ఆర్ఆర్ మోహన్, లింగారెడ్డి, సింగ్, సన్నీ పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో



**కాత్రేనికోన మే 27 (అఖండ భూమి న్యూస్):** కాత్రేనికోన మండలం, శాఖా గ్రంధాలయాన్ని ఎంపీడీఓ బి రాజేశ్వర్ రావు సందర్శించారు.గ్రంధాలయానికి అవసరమైన మౌలిక వసతులు కల్పనపై లైబ్రేరియన్ కె తులసి లక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు. సత్వరమే కాత్రేనికోన ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి రామారావు ని ఆదేశిస్తూ ఎలక్ట్రికల్ మీటర్ పొందుపరిచే విధంగా విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ తో మాట్లాడారు. మరమ్మత్తులకు సంబందించిన ప్రతిపాదనలు (ఎస్టిమేట్ )త్వరగా రూపొందించాలని ఇంజనీర్ అసిస్టెంట్ మురళి ని ఆదేశించారు. సందర్శనలో , మండల పరిషత్ జూనియర్ సహాయకులు పృధ్వి, టైపిస్ట్ నరేష్ కాత్రేనికోన గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యరపతినేని

మౌలిక వసతులకు సొంత నిధులు అందజేస్తా






**మాచవరం మే 27 (అఖండ భూమి న్యూస్):** మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రాత్రి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో రోగులకు అందుతున్న వైద్య సేవలను మేలుగా అడిగి తెలుసుకున్నారు అలాగే హాస్పటల్లో వివిధ రకాల ల్యాబ్ లను ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. రోగులకు అందజేస్తున్న మందులను పరిశీలించారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యశాలకు కావలసిన అన్ని రకాల సదుపాయాలు తన సొంత నిధులతో అందజేస్తామని హామీ ఇచ్చారు అలాగే ప్రస్తుతం వేసవి కాలంలో ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ఓఆర్ఎస్ ప్యాకెట్లు సకాలంలో అందజేయాలని సూచించారు అలాగే గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు ఈ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ప్రసాద్ అన్వేష్ లయోలా సిస్టర్స్ వైద్య సిబ్బంది టిడిపి నాయకులు పాల్గొన్నారు

## పేద ప్రజల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం





**క్రిష్ణగిరి మే 27 (అఖండ భూమి న్యూస్)** నిరుపేద ప్రజల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబి సాహెబ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి, కంబాలపాడు గ్రామాలలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రథమంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మర్రి శ్రీరాములు, రాష్ట్ర సగర సంఘం డైరెక్టర్ ఎల్వి ప్రసాద్ ,టిడిపి మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు లు మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించి తెలుగుదేశం పార్టీ స్థాపించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించి పేద ప్రజలకు రెండు రూపాయల కిలో బియ్యం,వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ తదితర ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేశారన్నారు. ప్రస్తుతం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కోట్లాది రూపాయలతో సిసి రోడ్లు, తారు రోడ్లు, ప్రభుత్వ భవనాలను నిర్మించి ప్రారంభించారన్నారు. గత వైసిపి పాలనలో వైసిపి నాయకులు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి తమ సొంత లాభాలకు ప్రాధాన్యత ఇచ్చారని వారు విమర్శించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి విశేష సేవలు అందించిన కార్యకర్తలకు, పత్రికా విలేకరులకు పూలమాలలో వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు క్రిష్ణగిరి, కోయిలకొండ సొసైటీ అధ్యక్షులు కేఈ శేషాద్రి, నక్క నాగరాజు, ఎస్ఎండి రఫీ, గురు స్వామి, ప్రకాష్ గౌడ్, శేఖర్ గౌడ్, లతీఫ్, ఖాజా, నరసింహులు, బ్రహ్మయ్య నాయుడు, కాంతన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్‌లు, శానిటైజర్ల పంపిణీ



**మహమ్మదాబాద్. మే 27 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పరిశుభ్రతకు అహర్నిశలు శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గాధిర్యాల్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో యూనిఫామ్‌లు, శానిటైజర్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ టి. మాణిక్యమ్మ, ఉపసర్పంచ్ ఇ. హన్మంత్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ నిధులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాణిక్యమ్మ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోకుండా, ప్రజలు వ్యాధుల బారిన పడకుండా పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించడంలో కార్మికులు క్రమశిక్షణతో సేవలు అందించాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి వారి సేవలు ఎంతో అవసరమని కొనియాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు తలారి భాగ్యలక్ష్మి, గౌరమొల పాండు, శంకర్, గుప అనంతయ్య, సందుళ మల్కయ్య, పంచాయతీ కార్యదర్శి హాజీ, పారిశుద్ధ్య కార్మికులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భద్రతే లక్ష్యం.. పోలీసులే ప్రజలకు భరోసా

కొమిరెడ్డిపల్లిలో పోలీసుల అవగాహన కార్యక్రమం

సైబర్ నేరాలు, మహిళల భద్రతపై ప్రత్యేక చైతన్యం



**గండీడ్, మే 27 (అఖండ భూమి న్యూస్):** ప్రజల భద్రతే ధ్యేయంగా జిల్లా పోలీసులు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక సమావేశాన్ని పోలీసులు నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులతో సమావేశమైన పోలీసు అధికారులు నేరాల నివారణ, సైబర్ మోసాల పట్ల అప్రమత్తత, మహిళల రక్షణ అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం పోలీసులు 24 గంటలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అనుచిత కదలికలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రాత్రి వేళల్లో గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీ వివరాలు ఎవరికీ వెల్లడించరాదని సూచించారు. బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన సమాచారాన్ని పంచుకోవద్దని, మోసపూరిత కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని, అవసరమైనప్పుడు పోలీసులను నిర్భయంగా సంప్రదించాలని పేర్కొన్నారు. "ఫ్రెండ్లీ పోలీసింగ్" విధానంతో ప్రజలకు మరింత చేరువవుతూ, సమస్యల పరిష్కారంలో వేగంగా స్పందిస్తున్నామని అధికారులు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొంటూ, పోలీస్-ప్రజల సమన్వయంతోనే నేరాలను సమర్థంగా అరికట్టగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంగల సుజాత ఆంజనేయులు, రాములు, జగదీష్, బాలరాజు, నీరటి రాములు, గ్రామ యువకులు, మహిళలు, చిన్నారులు, గ్రామ పెద్దలు పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# వార్షిక తనిఖీల్లో భాగంగా
# దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి అవార్డులు -- రివార్డులు అందజేస్తాం.

జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర,



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 27 (అఖండ భూమి న్యూస్):** బుధవారం దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌ను "వార్షిక తనిఖీలలో" భాగంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, సందర్శించి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ కి ముందుగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఎస్పీ సిబ్బంది అందరితో మాట్లాడడం జరిగింది, ఈ సందర్భంగా సిబ్బంది స్టేషన్‌కు సంబంధించిన అన్ని విషయాల గురించి ఎస్పీ కి తెలియజేశారు. ఎస్పీ ఎస్ఐ లకు తెలియజేసిన విషయాలు, ఆదేశాలు సిబ్బందికి అందరికి చేరాయా లేదా అని ఆయన ప్రత్యేకంగా పరిశీలించినారు. అనంతరం పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం మరియు చుట్టుపక్కల పరిసరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు , దర్యాప్తు వివరాలను దేవునిపల్లి ఎస్సై రంజిత్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసులు గ్రామాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విలేజ్ పోలీస్ ఆఫీసర్ తమకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన, వృత్తిపట్ల నిబద్ధతతో పాటు నీట్ టర్న్ అవుట్ పాటించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం, భద్రత, భరోసా పెంపొందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. డయల్-100 కాల్స్‌పై వేగవంతంగా స్పందిస్తూ సంఘటన స్థలానికి వెంటనే చేరుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి గుండా జాతీయ రహదారి ఎన్ హెచ్-44 వెళ్తున్నందున రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను "బ్లాక్ స్పాట్స్"గా గుర్తించి ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో భాగంగా పాత నేరస్తులు, సస్పెక్ట్‌ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, కాలనీలు మరియు గ్రామాల్లో రాత్రి గస్తీ, పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని సూచించారు. దొంగతనాలు జరిగిన వెంటనే డిటెక్షన్ చేపట్టడంతో పాటు అక్రమ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యంగా యువతలో సైబర్ సేఫ్టీపై చైతన్యం కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విధుల్లో ప్రతి ఒక్కరూ నీతి, నిజాయితీతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి అవార్డులు, రివార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు అక్రమ గోవుల రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ మధుసూధన్, రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, దేవునిపల్లి ఎస్‌హెచ్‌వో రంజిత్, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడులో అభివృద్ధి దిశగా కీలక తీర్మానాలు

స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళులు...

పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం

**వెల్దుర్తి, మే 27 :** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం మహానాడు వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ మరియు బూత్ స్థాయి ఇన్‌చార్జులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి జిల్లా టిడిపి నాయకుడు సుబ్బరాయుడు ఆధ్వర్యం వహించారు.

### ఎన్టీఆర్ ఆశయాలే పార్టీకి మార్గదర్శకం

తెలుగుదేశం పార్టీ స్థాపకులు **N. T. Rama Rao** విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. అనంతరం పార్టీ ఆవిర్భావ లక్ష్యాలు, ప్రజాసేవ పట్ల ఎన్టీఆర్ చూపిన దారిని స్మరించుకున్నారు. గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాల కల్పన వంటి అంశాలపై పార్టీ నిరంతరం కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు.

### పార్టీ బలోపేతమే లక్ష్యం

జిల్లా నాయకుడు సుబ్బరాయుడు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చీ. జష్ణుఅనతీుఝఎబ చీుఱఅబ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడటమే తమ ప్రధాన ధ్యేయమని చెప్పారు. మంత్రి చీుతీు ూశీనవంష్ట్ర ఆధ్వర్యంలో యువతకు ప్రాధాన్యత పెరుగుతోందని, భవిష్యత్ రాజకీయాల్లో పార్టీకి మరింత బలం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### కష్టకాలంలోనూ పార్టీతోనే ప్రయాణం



మండల పార్టీ అధ్యక్షుడు టీ బలరాం గౌడ్ మాట్లాడుతూ ప్రతిపక్ష కాలంలో ఎన్నో ఒత్తిడులు, ఇబ్బందులు ఎదురైనా పార్టీ పట్ల నిబద్ధతతో ముందుకు సాగినట్లు తెలిపారు. పార్టీ పెద్దల ప్రోత్సాహం వల్లే బాధ్యతలు నిర్వర్తించే అవకాశం లభించిందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



### అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి

మాజీ ఎంపీపీ ఎల్‌ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి పార్టీ నాయకత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. జ్యోతిరావు పూలే పాఠశాల నూతన భవన నిర్మాణ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపించాలని కోరారు.

### డిజిటల్ మహానాడుతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం

వెల్దుర్తి సొసైటీ చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ విధానంలో మహానాడు నిర్వహించడం పార్టీ సాంకేతిక దిశగా ముందుకు సాగుతున్నదానికి నిదర్శనమన్నారు. పట్టణాభివృద్ధి, రోడ్డు విస్తరణ, మౌలిక వసతుల మెరుగుదలపై పలు ప్రతిపాదనలు ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. అనంతరం స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని నాయకులు, కార్యకర్తలు వీక్షించారు.

### గ్రామ స్థాయిలో మహానాడు సందడి

గోవర్ధనగిరి గ్రామంలో జిల్లా నాయకుడు చెర్ల కొత్తూరు పుల్లయ్య ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మహానాడు కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులు పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మైనారిటీ నాయకులు, క్లస్టర్ మరియు బూత్ ఇన్‌చార్జులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
# మహానాడులో అభివృద్ధి తీర్మానాలు






**వెల్దుర్తి, మే 27 (అఖండ భూమి):** రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా పని చేయడమే తెలుగుదేశం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మండలంలోని పదవ క్లస్టర్ కన్వీనర్ చర్ల కొత్తూరు పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలోని ఎల్లమ్మ గుడి సమీపంలో ఘనంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి **N. Chandrababu Naidu** నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ పురోగతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, రైతు సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవ క్లస్టర్ పరిధికి సంబంధించిన పలు అభివృద్ధి తీర్మానాలు మహానాడులో ప్రవేశపెట్టారు. క్లస్టర్ పరిధిలో వెయ్యిమందికి ఉపాధి కల్పించే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని, హైవే నుంచి బేతంచర్ల వరకు చెర్ల కొత్తూరు మీదుగా రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జి నిర్మించి రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రాంతీయ విద్యాభివృద్ధి కోసం హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, గురుకుల పాఠశాల, ఐటీ కళాశాల ఏర్పాటు చేయాలని తీర్మానించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, మైక్రో ఇరిగేషన్ ద్వారా సాగునీటి విస్తరణ, ఏడు చెరువులకు శాశ్వత నీటి నిల్వ సౌకర్యం, ప్రతి ఎకరాకు హార్టికల్చర్ ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆదాయాన్ని పెంచడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మహానాడు కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసే వేదికగా నిలుస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్య, ఉపాధి, సాగునీటి రంగాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి రామళ్లకోట, సర్పరాజపురం, ఎస్ బోయినపల్లి, నర్సాపురం, ఎల్ నగరం, రత్నపల్లి, గోవర్ధనగిరి, చెర్ల కొత్తూరు, శ్రీరంగాపురం, గుంటుపల్లి, బోగోలు, సూదేపల్లి, గువ్వలకుంట్ల, యాదరాల, దాసరి దొడ్డి, కసాపురం, బింగు దొడ్డి, మంగంపల్లి, లక్ష్మంపల్లి, పిక్కిలివానిపల్లి, బాలాపురం, చిన్న కొల్లుమూలపల్లె తదితర గ్రామాల నుంచి క్లస్టర్, బూత్ కన్వీనర్లు, ముఖ్య కార్యకర్తలు, పార్టీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. మహానాడు కార్యక్రమాలు గురువారం కూడా కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## అలోవీరాతో అద్భుత ప్రయోజనాలు..
# ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవీరాతో మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి అలోవీరాతో అనేక ప్రయోజనాలు ఉంటాయి. చర్మ సమస్యలతో పాటు డయోబెటిస్ రోగులకు అలోవీరా అద్భుతంగా పని చేస్తుంది. జిడ్డు చర్మంతో చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. ఇలాంటి వారు కలబంద ఆకుని నీళ్లలో కాసేపు మరిగించి దాన్ని పేస్ట్‌లాగా వాడుకోవచ్చు. ఇలాంటి ఫేస్ మాస్క్‌తో మంచి ఫలితం ఉంటుంది. ముఖంలో ట్యాన్ సమస్యకు కూడా అలోవీరాతో చెక్ పెట్టొచ్చు. అలోవీరా గుజ్జును నిమ్మరసం, పసుపు వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో ట్యాన్ సమస్య తగ్గుతుంది. అలోవీరాను పచ్చిగా లేదా జ్యూస్ గా కూడా తీసుకోవచ్చు. ఫలితంగా చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంటాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అలోవీరా జ్యూస్ ద్వారా విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. మంచి ఆరోగ్య ఫలితాలు అందుతాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి. గుండె సంబధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంతో పాటు రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలోనూ అలోవీరా జ్యూస్ అద్భుత మేలు చేస్తుంది. అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవెరా గుజ్జునూ.. కొబ్బరి నూనెతో కలిపి తలకు పట్టిస్తే మంచి మేలు చేస్తుంది. దీంతో జుట్టు రిపేర్ అవుతుంది. చుండ్రు వదిలిపోతుంది. తలలోని మృత కణాలు తొలగిపోతాయి. మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి

## ప్రెగ్నెన్సీ సమయంలో ప్రయాణిస్తున్నారా?
# ఈ విషయం తప్పక తెలుసుకోండి..



గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని.. మనలో చాలా మందికి ట్రావెలింగ్ చాలా సరదా. అయితే అన్ని సమయాల్లో ఆ అలవాటు ఆనందాన్ని నింపదు. ముఖ్యంగా గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని అందుకే వైద్యులు పదే పదే సూచిస్తుంటారు. అయితే ప్రెగ్నెన్సి సమయంలో ప్రయాణించాలంటే అమ్మాయిలు కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే చిన్న నిర్లక్ష్యం కొన్నిసార్లు తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందువల్ల గర్భిణీ సుదీర్ఘ ప్రయాణానికి వెళ్లే ముందు ఈ కింది జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

### వైద్యుడిని సంప్రదించాలి

ప్రెగ్నెన్సి సమయంలో అమ్మాయిలు దూర ప్రయాణాలు చేసే ముందు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వారికి ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే లేదా రోజూ మందులు వాడుతుంటే.. ఇలాంటి వారు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. తనిఖీ తర్వాత డాక్టర్ మీకు సరైన సలహా ఇస్తారు.

### ఆహారంపై శ్రద్ధ

గర్భిణీలు ప్రయాణాలలో జంక్ ఫుడ్, వేయించిన, కారంగా ఉండే ఆహారాన్ని తినకూడదు. అలాంటి ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందువల్ల ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు శుభ్రమైన నీళ్లు తాగాలి. అలాగే వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాన్ని తినకుండా నిరోధించాలి. ప్రయాణ సమయంలో అలసట చాలా సాధారణం. ముఖ్యంగా గర్భిణీలు సులువుగా అలసి పోతారు. కాబట్టి ఈ సమయంలో విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. అలాగే తగినంత నిద్ర కూడా అవసరం. అలసట, నిద్ర లేకపోవడం మీ రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. నిద్ర లేకపోవడం అలసట, ఒత్తిడికి దారితీస్తుంది. కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం.


### సౌకర్యవంతమైన సీట్లను ఎంచుకోవాలి

ప్రయాణ సమయంలో సౌకర్యవంతమైన సీటును ఎంచుకోవాలి. మీరు రైలులో ప్రయాణిస్తుంటే, వాష్‌రూమ్‌కు దగ్గరగా ఉన్న సీటును ఎంచుకోండి. ఎందుకంటే తరచుగా వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి ఉంటుంది. వదులుగా, సౌకర్యవంతమైన దుస్తులు ధరించాలి. ముఖ్యంగా కారులో ప్రయాణిస్తుంటే మాత్రం సీటు బెల్ట్ ధరించడం గుర్తుంచుకోవాలి. అలాగే మీరు వెళ్లే ప్రదేశం వాతావరణం, ఆహారం, తాగునీటి గురించి ముందుగానే క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఎక్కి దిగాల్సిన ప్రదేశాలకు వెళ్లకుండా ఉండటమే మంచిది. మీరు వెళ్లే ప్రదేశం చుట్టుపక్కల ఉన్న ఆసుపత్రులు, వైద్యుల గురించి కూడా సమాచారం ముందే సేకరించాలి. ఒకవేళ ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఆ వైద్యుడిని సంప్రదించడంలో ఆలస్యం చేయకూడదు.

### ముఖ్యమైన మందులను వెంట తీసుకెళ్లాలి

గర్భధారణ సమయంలో ప్రయాణించేటప్పుడు మందులను ఎల్లప్పుడూ మీతో తీసుకెళ్లాలి. దీన్ని నిర్లక్ష్యం చేయవద్దు. ప్రయాణ తేదీకి కొన్ని రోజుల ముందే వైద్యుడిని సందర్శించి, మీకు ఏదైనా సమస్య ఉంటే అతనికి తెలియజేయాలి. తద్వారా వైద్యులు మీకు అవసరమైన మందులను అందిస్తారు. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం..
## షుగర్‌ను కూకటివేళ్ల నుండి నయం చేసే దివ్యాస్త్రం..!



మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటిపువ్వుతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఫైబర్, ప్రోటీన్స్, విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి. ఎముకలను బలంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయి. అరటి పువ్వులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అరటి పువ్వులో విటమిన్లు ఏ సీ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ జబ్బులు రాకుండా వ్యాధులను నివారిస్తాయి. దీనిలో ఉండే మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ముఖ్యంగా దీనిలో ఉండే విటమిన్ బి6.. మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అరటి పువ్వును ఆహారంలో భాగంగా చేసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక వ్యాధులు కూడా తగ్గుతాయి. అరటి పువ్వులో మెగ్నీషియం చాలా సమృద్ధిగా ఉంటుంది. మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటి పువ్వులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నొప్పి, వాపులు, ఆర్థరైటిస్ వంటి సమస్యల్ని ఇవి తొలగిస్తాయి. అరటి పువ్వును తీసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన, డిప్రెషన్ వంటి బాధలు కూడా ఉండవు. అరటి పువ్వు తీసుకుంటే పాలిచ్చే తల్లుల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది.